# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక **వార్త**




## గరుడ వాహనంపై కల్యాణ వెంకన్న



చంద్రగిరి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:
శ్రీ మహావిష్ణువు నిత్య వాహనమైన గరుడ వాహనంపై శనివారం కల్యాణ వెంకన్న ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని గరుడవాహన సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి వారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు స్వామివారి ఉత్సవ మూర్తిని మండపానికి తీసుకువచ్చి విశేష అలంకరణ గావించి గరుడవాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ పండు వెన్నెలలో దేవదేవుడు ఆలయ తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను ఆశీర్వదించారు. ఈ వాహనసేవలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నులపండువగా రథోత్సవం



కోట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త
కోట మండలం గూడలి గ్రామంలోని సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను రథంపై అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ముందుగా ఆలయంలో పవిత్ర జలంతో శుద్ధి చేసి అభిషేకాలు చేశారు. ఉభయకర్తలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను అలంకరించిన రథంపై గ్రామపురవీధుల్లో ఊరేగించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి మిరియాలు చల్లుతూ మొక్కులు చెల్లించుకున్నారు.

# భద్రతలో నిర్లక్ష్యం!



### మహద్వారం వద్దకు పాదరక్షలతో భక్తులు
### -13మంది భద్రత సిబ్బందిపై సస్పెన్షన్ వేటు



తిరుమల,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:
కలియుగవైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయ భద్రతపై కేంద్ర నిఘా వర్గాలు కూడా అనుక్షణం అప్రమత్తంగానే పర్యవేక్షిస్తున్నా....కంటికిరెప్పలా భద్రతను పర్యవేక్షించాల్సిన టిటిడి ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది,ఎస్‌పిఎఫ్ ఉద్యోగుల నిర్లక్ష్యంతో 13మందిపై సస్పెన్షన్ వేటువేశారు. శనివారం ఉదయం ముగ్గురు మహారాష్ట్ర భక్తులు శ్రీవాణి బ్రేక్ దర్శన సమయంలో తెల్లటిరంగు డిస్‌పోజబుల్ చెప్పులు ధరించి వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ మీదుగా ఆలయ మహాద్వారం వరకు చేరుకోవడం తెలిసిందే. ఆలయ పవిత్రతకు భంగం కలిగించడమేగాక భద్రతలోపాన్ని ప్రస్ఫుటం చేసింది. ఈ తప్పిదాలకు, నిర్లక్ష్యానికి కారణమైన 13మంది సిబ్బందిలో ఇద్దరు టిటిడి ఉద్యోగులు సీనియర్ అసిస్టెంట్ చక్రపాణి , జూనియర్ అసిస్టెంట్ వాసు, టిటిడి భద్రతా సిబ్బంది డి.బాలకృష్ణ (ప్రైవేటుసెక్యూరిటీగార్డు),వసుమతి, టి.రాజేశ్‌కుమార్,ఎం.బాబు (ఎడబ్ల్యుపిఓ)ఎస్ వెంకటేశ్(పిఎస్‌జి), ఆరుగురు ఎస్‌పిఎఫ్ సిబ్బందిలో సి.రమణయ్య ఏఎస్ఐ, సత్యనారాయణ,కానిస్టేబుళ్ళు బి.నీలబాబు, డిఎస్‌కె ప్రసన్న,ఎస్.శ్రీకాంత్, పోలినాయుడుపై వేటు వేశారు. శనివారం ఆలయంలో జరిగిన అపవిత్రత,అపచారంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో రాత్రి 11గంటలకు టిటిడి ఈఓ జె.శ్యామలరావు 13మందిని సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం వీరంతా ఫుట్‌పాత్ హాల్ డౌన్‌స్కానింగ్ పాయింట్‌వద్ద విధుల్లో ఉన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో ఎస్‌పిఎఫ్ సిబ్బందిని సస్పెండ్ చేయాలని డైరెక్టర్ జనరల్‌కు సిఫార్సు చేశారు.

తిరుమల ఆలయంతోబాటు వైకుంఠమ్ 1,2క్యూకాంప్లెక్స్‌లలో భద్రత విభాగం పనితీరు విమర్శలకు తావిస్తోంది. 24గంటలూ నిరంతరం డేగకళ్ళతో అప్రమత్తంగా ఉంటూ మూడంచెల తనిఖీలతో హడావిడి చేసే భద్రత సిబ్బంది భక్తులు పాదరక్షలతో ఆలయంలోనికి మహద్వారం వరకు రావడంతో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. గతంలో సెల్‌ఫోన్ కెమెరాతో ఆనందనిలయాన్ని వీడియోతీయడం, ఏకంగా సామాజికమాధ్యంలో ప్రసారంచేయడం జరిగిపోయింది. డ్రోన్‌కెమెరాలు ఎగరడం, తరచూ విమానాలు ఆలయంమీదుగా వెళ్ళడం వంటివి భద్రతను ప్రశ్నిస్తున్నాయి. మూడంచెల్లో అత్యంత జాగ్రత్తతో భక్తులను నిరంతరం నిశితంగా తనిఖీలు చేసి పంపుతున్నామనే భుజాలు ఎగరేసే భద్రత సిబ్బంది అప్పుడప్పుడు నిర్లక్ష్యంగా ఉంటుండటంతో అపచారాలు, పొరబాట్లు జరిగిపోతుంటాయి. నెలన్నరక్రిందట ఓ భక్తుడు ఏకంగా సెల్‌ఫోన్‌తో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో తనిఖీలు దాటుకుని ఆలయంలోపల పడికావలి వరకు రావడం, అక్కడ సెల్‌ఫోన్‌తో ఫోటోలు తీయడం ,చివరకు మీడియా సమాచారంతో పట్టుకోవడం విదితమే. ఏళ్లతరబడి తిష్టవేసిన సిబ్బంది ఉండటం, హోంగార్డులు సెక్యూరిటీ గార్డులుగా నియమితులై ఇష్టానురీతిలో వ్యవహరిస్తుండటం వీటన్నిటికీ ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. భక్తులు పాదరక్షలు ధరించి వైకుంఠమ్-1 క్యూకాంప్లెక్స్‌లో ప్రవేశించడం, అక్కడ నుండి మూడు తనిఖీ కేంద్రాలను దాటుకుని ముగ్గురు భక్తులు కాళ్ళకు పాదరక్షలుతో మహద్వారం వరకు వచ్చేయడంతో భక్తులను తీవ్రంగా కలచివేసింది. మద్యం,మాంసం, దూమపానం ,పాదరక్షలు ధరించి ఆలయం ముందుగానీ, మాఢవీధుల్లో తిరగడం నిషేధం. అంతటి పవిత్రంగా భక్తులు కూడా టిటిడి నిబంధనలు పాటిస్తూ ఆలయ పవిత్రతను కాపాడుతున్నారు.

### ఇంటర్ ఫలితాల్లో
# జిల్లాకు 8, 9వ స్థానాలు

**సీనియర్ ఇంటర్‌లో 86శాతం,జూనియర్ ఇంటర్‌లో 71శాతం మంది ఉత్తీర్ణత**
**మే 12నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు**

తిరుపతి విద్య ఏప్రిల్ 12 ప్రభాత వార్త:
ఇంటర్ పబ్లిక్ పరీక్షలను మార్చి 1నుంచి 20వ తేదీ వరకు జనరల్,ఒకేషనల్ విద్యార్థులకు అత్యంత ప్రతిష్టాత్మకంగా,పకడ్బందీగా 86 పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమరా పర్యవేక్షణలో జిల్లా ఇంటర్ బోర్డు అధికారులు నిర్వహించారు. ఫలితాలను శనివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ప్రథమ,ద్వితీయ సంవత్సర ఫలితాల్లో తిరుపతి జిల్లా 9, 8వ స్థానాలను దక్కించుకున్నట్లు ఇంటర్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్ఐఓ) జీవి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.ఇంటర్ ప్రథమ సంవత్సర జనరల్, ఒకేషనల్ విద్యార్థులు 31,479మంది హాజరయ్యారు.వీరిలో 22,403 (71శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో జిల్లాకు 9వ స్థానం లభించింది. అలాగే ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ విద్యార్థులు 28,4630మంది హాజరవ్వగా వారిలో 24,581 (86శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో జిల్లాకు 8వ స్థానం దక్కిందని ఆర్ఐఓ తెలిపారు.జిల్లా నుంచి ప్రథమ,ద్వితీయ జనరల్,ఒకేషనల్‌తో పాటు ప్రైవేటు విద్యార్థులు మొత్తం 61,727మంది హాజరవ్వగా వారిలో 47,898మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆర్ఐఓ తెలిపారు.

### - మే 12నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ..



ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను మే 12నుంచి 20వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2.30నుంచి సాయంత్రం 5.30గంటల వరకు రెండు సెషన్స్‌లో నిర్వహించనున్నట్లు ఆర్ఐఓ పేర్కొన్నారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ప్రాక్టికల్స్ మే 28నుంచి జూన్ 1వ తేదీ వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జూన్ 4వ తేదీన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, 6వ తేదీన ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలను ఆయా తేదీల్లో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

### సంస్కృత గ్రంథాల జ్ఞానాన్ని
# భావితరానికి అందించాలి
### మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు



తిరుపతి విద్య ఏప్రిల్ 12 ప్రభాతవార్త
సంస్కృత గ్రంథాలను ప్రాంతీయ భాషలలోకి తర్జుమా చేసి జ్ఞానాన్ని భావితరానికి అందించాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు సూచించారు.జాతీయ సంస్కృత వర్సిటీలో విద్యార్థుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన చక్రవాత హాస్టల్ భవనాన్ని ఆయన శనివారం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్కృత భాషలో ఎన్నో గొప్ప గ్రంథాలు నిక్షిప్తమై ఉన్నాయని,అందులోని జ్ఞానం నేడు మానవజాతి జీవిస్తున్న విధానానికి మార్గదర్శనమన్నారు. సంస్కృత భాషలోని జ్ఞానాన్ని ప్రజలకు తెలియపరిచేందుకు కృషి చేస్తే ఉత్తమ నాగరికలుగా జీవించడానికి ఎంతో దోహదపడుతుందన్నారు.ఇతర భాషల్లో అనువదించడానికి కేంద్రం నుంచి సహాయ సహకారాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం హాస్టల్ ఆఫీస్ ని పరిశీలించి,అక్కడ ప్రదర్శించిన సాంస్క్రిట్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్ని తిలకించి హర్షం వ్యక్తం చేశారు.ఎన్ఎస్ఈయూ వర్సిటీగా ఆవిర్భవించే సమయంలో రాజ్యసభ ఛైర్మన్‌గా వెంకయ్య నాయుడు వ్యవహరించడం మరువలేని విషయమన్నారు.తెలుగుభాష పట్ల ఆయనకు ఉన్నటువంటి గౌరవం వర్ణణాతీమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వెంకటనారాయణ రావు, ఫినాన్స్ ఆఫీసర్ రాధా గోవింద త్రిపాఠి,డీన్లు ప్రొఫెసర్ ఎస్ దక్షిణామూర్తి శర్మ, రజనీకాంత్ శుక్లా, ప్రొఫెసర్ రంగనాథన్, పీఆర్ ప్రొఫెసర్ రమేష్ బాబు, ఏపీఆర్ ఓ డాక్టర్ కనపాల కుమార్, కోఆర్డినేటర్చందూలాల్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు ఒక్కొక్క కుటుంబం నుంచి ఒకరు రావాలి!
## స్వస్వరూపానందగిరి స్వామి

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 12 ప్రభాతవార్త
నేడు హిందూధర్మం ప్రమాదంలో ఉందని దానిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక హిందూ కుటుంబంపై ఉందని శ్రీనివాసమంగాపురం వసిష్టాశ్రమాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి అన్నారు. ఇక్కడి శుక బ్రహ్మాశ్రమంలో జరుగుతున్న 75వ వార్షికోత్సవ ప్రవచనాల వేదికపై స్వస్వరూపానందగిరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభకు ఆశ్రమ నిర్వాహకులు విద్యాస్వరూపానందగిరి స్వామి ప్రారంభిస్తూ ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానంద గిరి స్వామి ఎన్నో ఆశయాలను రూపొందించుకున్నారన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతి చెందిన గీతామకరందాన్ని సమాజానికి అందించారన్నారు. సులభశైలిలో గీతలోని అంతరార్థన్ని పండిత పామరులకు అందించుటకు ఆయన కృషి ఎనలేనిదన్నారు. అంతేకాక సామాజిక సేవ నిరుపేదలు ఎన్నటికి మరువరన్నారు.ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన స్వస్వరూపానందగిరిస్వామి ఆలోచనాత్మక ప్రసంగాన్ని అందించారు.

**హిందూ ధర్మపరిరక్షన ఎంతో అవసరం:**
స్వస్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ నేడు హిందూధర్మం ప్రమాదంలో ఉందన్నారు.సమాజంలో ఆశ్రమాలు మనుగడ సాగించాలన్నా,సన్యాసులు రావాలన్నా గృహాశ్రమం అభివృద్ధి చెందాలన్నారు. ప్రమాదంలో ఉన్న హిందూ ధర్మాన్ని పరిరక్షించుటకు ఒక్కొక్క కుటుంబం నుంచి ఒక్కొక్కరు రావాలన్నారు. గతంలో ప్రభుత్వాలు సంతానాన్ని పరిమితం చేసారని మేమిద్దరం మాకొక్కరు చాలనే నినాదం సాగించారన్నారు.నేడు ప్రభుత్వాలే అధిక సంతానం కనాలని పిలుపు నిస్తున్నారన్నారు. ప్రతి





సమావేశంలో మాట్లాడుతున్న సాధువులు

ఇంటి నుంచి ముగ్గురు సంతానం కలగాలన్నారు. ఒకరు కుటుంబ పరిరక్షణకు మరొకరు దేశం కోసం ఇంకొకరు హిందూ ధర్మపరిరక్షణ కోసం అంకితం కావాలని పిలుపు నిచ్చారు.హిందూ ధర్మం ప్రమాదంలో ఉందన్నారు. దానిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ధార్మిక సభలకు రావటం సాధువులు సన్యాసులు ప్రసంగాలు విని గాలికి వదలటం కాదని గమనించాలన్నారు. నేడు ప్రతి ఒక్కరు సెల్‌ఫోన్‌కు బానిసలౌతున్నారన్నారు. జీవితం సార్థకత దాన ధర్మాలతో సాధ్యం కాదని గుర్తించాలన్నారు.మనం చేసే మంచి మనల్ని కాపాడుతుందన్నారు.

### ముగ్గురు ఉత్సవర్లు ప్రత్యక్షంతో
# భక్తుల పులకింత
### -వసంతోత్సవం వేళ ఉత్సవర్లకు విశేష స్నపనం



తిరుమల,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:
నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలలో సాధారణంగా మలయప్పస్వామి ఉభయదేవేరులతో వాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనమివ్వడం పరిపాటి. అయితే ఏడాదిలో వసంతోత్సవాల వేళ చివరగా ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేతమలయప్పస్వామి, రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి, సీతాలక్ష్మణ ఆంజనేయసమేత శ్రీరామచంద్రమూర్తి సాయంత్రం వేళ ఒకేసారి ముగ్గురు ఉత్సవమూర్తులు శనివారం రోజు మాఢవీధుల్లో భక్తులకు అభయమివ్వడంతో ఆనందపరవశులయ్యారు. వసంతోత్సవాలు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా ముగిశాయి. చివరిరోజు స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఈఓలోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## కోదండరామునికి వైభవంగా రథోత్సవం



తవణంపల్లె, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:
మండలంలోని అరగొండ శ్రీకోదండరామస్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీసీతా సమేతుడైన కోదండరాముడు రథంపై అరగొండ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. దేవస్థానంలో ఈనెల 17 నుండి శ్రీరామనవమి ఉత్సవాలు జరుగుతున్న విషయం విధితమే. ఈకార్యక్రమానికి అరగొండకు చెందిన డాక్టర్ జ్ఞానశేఖర్, అఖిల దంపతులు ఉభయదారులుగా వ్యవహరించి ఉదయం వరుస ఉభయం తీసుకు వచ్చారు. ఈసందర్భంగా ఆలయంలో అర్చకులు ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి,అలంకరించి ప్రత్యేకపూజలు చేసి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం అలంకిరించిన స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను రథంపై వుంచి మరోమారు ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం అరగొండ గ్రామ పురవీధుల ఘనంగా ఊరేగించారు.

## కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం ఉత్సవాలు



సదుం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త
మండల పరిధిలో శనివారం సాయంత్రం మూడు దేవాల యాల్లో సీతారాముల కళ్యాణం జరిగాయి. బూరగమంద పంచాయతీ రామాపురంలోని శ్రీ కోదండ రామాలయం తాటిగంటపాలెం పంచాయతీ పాపి రెడ్డి గారి పల్లెలోని సీతారాముల ఆలయం ఎర్రతి వారి పల్లి పంచాయతీ పెడకంటివారిపల్లెలో వెలసిన సీతారాముల ఆంజనేయస్వామి ఆలయంలో కళ్యాణ ఉత్సవాలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం గణపతి పూజ, నవగ్రహ పూజ నిర్వహించారు. అనంతరం అభిషేకాలు చేసి విశేష అలంకరణ చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## శాస్త్రసోక్తంగా సత్యనారాయణవ్రతం



కాణిపాకం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయంలో శనివారం సత్యనారాయణవ్రతంను శాస్త్రోక్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఆలయం అనుబంధ ఆలయమైన శ్రీశ్రీదేవి భూదేవి సయిత వరదరాజస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఈవ్రతాన్ని నిర్వహించారు. ఆలయ మండపంలో ఈవ్రతాన్ని అర్చకులు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆలయంలో అర్చకులు స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ఉదయం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ మండపంలో వుంచి సత్యనారాయణవ్రతంను నిర్వహించారు. ఈసందర్భంగా సత్యనారాయణస్వామి వ్రత మహత్యాన్ని అర్చకులు భక్తులకు వివరించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా పున్నమి గరుడసేవ**
శ్రీశ్రీదేవి భూదేవి సయిత వరదరాజస్వామి ఆలయంలో పంగుణి పౌర్ణమి సందర్భంగా శనివారం రాత్రి పున్నమి గరుడసేవను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో సత్యనారాయణ వ్రతంను నిర్వహించగా రాత్రి గరుడసేవను నిర్వహించారు. ఆసందర భంగా అలంకరించిన స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను గరుడవాహనంపై వుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# 28 మంది గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంలకు రీ-కౌన్సెలింగ్, పోస్టింగ్స్
**'వార్త' ఎఫెక్ట్**

చిత్తూరు రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో గురు, శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సమావేశభవనంలో గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంలకు రెగ్యులర్ ఎఎన్ఎంలుగా పదోన్నతుల కౌన్సెలింగ్‌లో అక్రమాలు బహిర్గతం కావడంతో సుమారు వంద మంది ఎఎన్ఎంలకు తీరని అన్యాయం జరిగింది. గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంల పదోన్నతుల కౌన్సెలింగ్‌లో 'డిఆర్ఓ చెవిలో పువ్వు' 'పదోన్నతుల బదిలీ కౌన్సెలింగ్‌కు పాతర వేసి వైద్య శాఖ అధికారులు' అనే శీర్షికతో శనివారం 'వార్త' ప్రచురితమైంది. దీనిపై సీరియస్‌గా స్పందించిన డిఆర్ఓ మోహన్‌కుమార్ తాను కౌన్సెలింగ్‌లో ప్రత్యక్షంగా వున్న సమయంలోనే వైద్యశాఖ అధికారులు, సిబ్బంది ఇలా ఎలా చేస్తారని ఆరా తీసి వాస్తవాలు తెలుసుకుని పదోన్నతుల కౌన్సెలింగ్‌లో అన్యాయానికి గురైన ఎఎన్ఎంలకు శనివారం ఉదయం పిలిచి మరోసారి పోస్టింగ్స్ రీ-కౌన్సెలింగ్ నిర్వహించి వారికి అనుగుణంగా పోస్టింగ్స్ కేటాయించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రస్తుతం ఎఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న 298 మంది ఎఎన్ఎంలను వైద్యశాఖలో రెగ్యులర్ ఎఎన్ఎంలుగా పదోన్నతులు కల్పించాలని నిర్ణయించి జాబితా సిద్ధం చేశారు. ఈ జాబితా సిద్ధం అయిన అనంతరం వీరికి పదోన్నతుల పోస్టింగ్ కౌన్సెలింగ్ నిర్వహించి వారికి నచ్చిన విధంగా పోస్టింగ్స్ కేటాయించాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా స్థాయిలో జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షణలో డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎంలకు పదోన్నతుల కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్స్ ఇవ్వడానికి కలెక్టరేట్‌లో గురు, శుక్రవారాల్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్‌కు వైద్య శాఖలోని పలు ఉద్యోగ సంఘాల యూనియన్ నాయకులు, పత్రికా విలేకరులు హాజరైనప్పటికీ డిఆర్ఓ మోహన్‌కుమార్ తాము పారదర్శకంగా పదోన్నతుల పోస్టింగ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ఇందులో ఏ మాత్రం సందేహాలు పెట్టుకోనవసరం లేదని కౌన్సెలింగ్ హాలు నుండి ఉద్యోగ సంఘ నేతలు నిష్క్రమించాలని స్పష్టం చేశారు. ఆయన మాట మేరకు కౌన్సెలింగ్ హాలు నుండి నిష్క్రమించారు.

## ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ ఫలితాలు

సదుం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సదుం మండలంలోని ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సదుంలోని మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో 2024 - 25వ సంవత్సరము ఇంటర్ సెకండియర్ ఎంపీసీ 20 మందికి 20 మంది బైపీసీలో పదికి పదిమంది అత్యధిక మార్కులతో ఉత్తీర్ణ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా మొదటి సంవత్సరం ఫలితాలు 98 శాతం విద్యార్థులు పాస్ అయినట్లు ఆయన చెప్పారు. సదుం జిల్లా పరిషత్ ప్రభుత్వ కళాశాలలో బాలికలు ద్వితీయ సంవత్సరం సీఈసీ లో పి రెడ్డి ప్రవీణ ఎంపీసీలో కే హర్షిత బి సంగీత లు ప్రథమ స్థానం సాధించారని చెప్పారు. అదేవిధంగా ఎంపీసీ నందు ఏడు మందికి ఆరు సిఇసిలో 14 మంది 11 మంది ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జై కుమార్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా సదుం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 86 మొదటి సంవత్సరం విద్యార్థులు 50 శాతం ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ కె వెంకటనాథరెడ్డి తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఎస్ సానియా, ఎంపీసీలో జే రెడ్డి ప్రసాద్, సీఈసీ లో సమీరాలు ప్రథమ స్థానం సాధించారని చెప్పారు.

## ఇంటర్ పలితాల్లో విజయం విద్యార్థుల జయకేతనం



**చిత్తూరురూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సరపు ఫలితాల్లో విజయం జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైప ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఎగురవేసారని విజయం విద్యాసంస్థల అధినేత ఎం. తేజోమూర్తి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి నందు గగనసాయి ( 986), గాయత్రి ( 983), పవన్‌సాయి ( 979),బైపిసిలో సుమిత్రా (962), ఎస్. శిరీష ( 952), ఎంఈసినందు కె తన్మయి (974), జెస్తిన (966), ఐశ్వర్య ( 952) మార్కులు సాధించగా, ప్రథమ సంత్సరం నందు ఎంపిసి నందు వేణి ( 465), రాజశ్రీ( 464), పవన్‌కుమార్ (463), బైపిసి నందు జ్యోశ్న(426), ఎంఈసిలో డింపుల్ భవ్యశ్రీ (492), గుణశ్రీ(486), సిఈసి నందు సోమంత్‌కుమార్ (476), ఖాసీం అబ్బాస్ ( 473) మార్కులు సాధించడానికి తమ కళాశాలలో అనుసరించే ఉన్నతమైన విద్యాప్రమాణాలు, బోధన ప్రణాళికలు కారణమన్నారు. అలాగే ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విజయం అకడమిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాఎం. శైలజామూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ జీవరత్నంనాయుడు, అధ్యాపక బృందం అభినందించారు.

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

కాణిపాకం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు శనివారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు విజయనగరంకు చెందిన శివప్రసాద్ అనే భక్తుడు నిత్యాన్నదాన పథకంకు 1,00,116 రూపాయలు విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఆలయ ఈఓ పెంచల కిషోర్‌కు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:



కర్నాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేష్‌రాయ్ శనివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీధర్‌నాయుడులతో పాటు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్దుని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

కాణిపాకం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని శనివారం పలువురు ప్రముఖులు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈమేరకు మాజీ కేంద్రమంత్రి, ప్రస్తుత టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌లు వేర్వేరుగా కుటుంబసమేతంగా దర్శించుకున్నారు ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, ప్రసాద్, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు వాసు,కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, రవి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీధర్‌నాయుడులతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధగిరిలో వైభవంగా పంగుని పౌర్ణమి వేడుకలు

తవణంపల్లె, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అరగొండ అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో శనివారం పంగుణి పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ప్రతి నెలా ఆలయంలో పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఈమేరకు ఆలయ ఈఓ టి.హనుమంతురావు ఆధ్వర్యంలో ఈవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం, పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే అర్చకులు ఉదయం 11 గంటలకు ఆలయ మండపంలో సుదర్శనహోమం, ఆకుపూజ, వడమాలసేవ, మధ్యాహ్నం సహస్రనామార్చన, ఆకుపూజ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే రాత్రి స్వామివారికి ప్రాకారోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు అలంకరించిన స్వామివారిని ప్రత్యేక పల్లకిపై వుంచి ఆలయం, సంజీవరాయని పుష్కరిని చుట్టూ ప్రదక్షిణలు చేయించారు.

## జిల్లా పరిషత్ బాలికల కళాశాల విద్యార్థినుల ప్రతిభ

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



శనివారం విడుదలైన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని కొత్తపేటలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటినట్లు ప్రిన్సిపల్ జయసుధ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జూనియర్ బైపిసిలో ఎం.రతి(414/440), వి.తేజశ్రీ జూనియర్ ఎంపిసిలో (397/470), సీనియర్ బైపిసిలో సి.తిరుమలేశ్వరి(911/1000), టి.మునిలక్ష్మి సీనియర్ బైపిసిలో(899/1000) మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ జయసుధ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నత స్థాయికి రాణిస్తున్నారని తెలిపారు. అనంత

## ఇంటర్ ఫలితాల్లో వంశీకళాశాల విద్యార్థుల ప్రతిభ



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

2024-25 విద్యాసంవత్సరానికి ఇంటర్‌మీడియల్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో వంశీకళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించినట్లు కరస్పాండెంట్ రవీంద్రప్రసాద్, ప్రిన్సిపల్ శ్రీకాంత్‌శర్మలు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో 1000 మార్కులకు గాను యంపిసి విభాగంలో జి.కృష్ణ ప్రియ-988 మార్కులతో పట్టణంలో ప్రథమ స్థానంలో నిలచిరాన్నారు. కె.శివ(987), యం.సంజన(983), కె.మునికోమల(983)చ బి.ఆకాష్(982), సి.సంధ్య(980), బైపిసి విభాగంలో కె.పూజిత(939), వై.నిఖిల్(911), ఎన్.అభిరామి(903), సిఇసి విభాగంలో ఎస్‌కె.ఆసీఫా(945), ఎం.బి.వర్ష(917), బి.రీనా(907), జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 470 మార్కులకు గాను యంపిసి విభాగంలో డి.విష్ణువర్దన్ 464, యం.మునిసరేంద్ర 464, వి.మునిశాంతిప్రియ 463, కె.కుమార్ 462, కె.హర్షిత 461, ఆర్.కావ్యశ్రీ 461, 440 మార్కులకు గాను బైపిసి విభాగంలో కె.సాయిసుజయ 431, వి.బాలావి 428, బి.గ్రీష్మ423, 500 మార్కులకు గాను సిఇసి విభాగంలో పిరేష్మ(460), కె.ధనిష ధర్శిని 430, అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించారు.

## దుష్టసంహారా శ్రీరామ మది మణిహారా హనుమాన్...!

కరణంవారిపల్లి(చౌడేపల్లి), ఏప్రిల్ 12 ప్రభాతవార్త



దుష్టులను సంహరించి, రామాయణ మహా కావ్యానికి మూల పురుషుడయిన హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని కాగతి పంచాయతీ కరణంవారిపల్లి వద్దగల 62అడుగుల భారీ అభయాంజనేయస్వామి ఆలయంలో జయంతి వేడుకలతోపాటు సీతారామ కళ్యాణం కన్నుల పండుగలా జరిగింది. కరణంవారిపల్లి మధుసూధన్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయం వద్ద పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే హనుమంతుని విగ్రహానికి విశేషాభిషేకాలు, పూజలు గావించారు. రాత్రి సీతారాముల కళ్యాణం అనంతరం గ్రామాల్లో ఊరేగింపు జరిగింది. పుంగనూరు మంజునాథ్ మొబైల్స్‌చే ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు.

## వందశాతం ఉత్తీర్ణత సాధించిన స్కూల్‌ప్లస్ బాలికలు

-సంబరాలు చేసుకొన్న విద్యార్థులు

చౌడేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ఇంటర్ ఫలితాల్లో స్థానిక ఉన్నతపాఠశాల స్కూల్ ప్లస్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి, సిఇసి విభాగా ల్లోనూ వందశాతం ఉత్తీర్ణ సాధించి కార్పోరేట్‌కు ధీటుగా నిలచారు. దీంతో స్థానిక బస్టాండులో బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకొన్నారు. ఎంపిసీలో బి.రజని 907మార్కులు, అమృతవర్షిణి 902, కె.చంద్రిక 811మార్కులు సాధించారు. స్కూల్ ప్లస్‌కు సంబంధించి వీరు తొలి బ్యాచ్ కావడం విశేషం. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపిసీలో 55శాతం, సిఇసిలో 70శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆదిలోనే ఇంతటి ఘనత సాధించిన విద్యార్థిణులను కమిటీ ఛేర్మన్ సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు నాగరాజరెడ్డి, ఉపాధ్యాయులు మురళి, అమర్‌నాథ్‌రెడ్డి, రమణప్ప, ఈశ్వర్, సుధాకర్, ఆనంద్, తదితరులు అభినందించారు.

## కుప్పం ప్రభుత్వ ఒకేషనల్ కాలేజ్‌కు రాష్ట్రస్థాయి ర్యాంకులు

కుప్పంరూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ఇంటర్ పరీక్షా ఫలితాల్లో కుప్పం ప్రభుత్వ వృత్తి విద్య కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ఫస్టియర్ ఒఎ గ్రూప్‌లో అనూష 497/500మార్కులు, అభినయశ్రీ 495, భవ్యశ్రీ 494మార్కులతో రాష్ట్రస్థాయిలో సత్తాచాటారు. అలాగే సెకండియర్ ఫలితాల్లో సుస్మిత 976/1000, లలితారాణి 972, పూజ 970, తబసుం 969, సుస్మిత 968మార్కులతో రాష్ట్రస్థాయి ర్యా ంకులు సాధించారు. ఫస్టియర్‌లో 62శాతం, సెకండియర్‌లో 72శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను జిల్లా ఇంటర్ విద్యాధికారి సయ్యద్ మౌలా, ప్రిన్సిపాల్ జ్యోతీశ్వరన్, సీనియర్ అధ్యాపకులు జగదీష్‌బాబు అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, హాస్టల్ వార్డెన్ ప్రమీల పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి రథోత్సవం

రామకుప్పం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



స్థానికంగా వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను విశేషంగా అలంకరించారు. మొక్కులు కలిగిన భక్తులు రథంపై బొరుగులు, చిల్లర నాణేలు, అరటిపళ్ళు చల్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం స్వామివారికిరుద్రాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఇంటర్‌లో నలంద విద్యార్థుల ప్రతిభ



వి.కోట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఇంటర్ ఫలితాల్లో స్థానిక నలందజూనియర్ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వినయ్‌రెడ్డి తెలిపారు. ఫస్టియర్ ఎంఇసిలో మసూద 488/500 మార్కులు సాధించింది. ఫస్టియర ఎంఇసిలో 100శాతం, ఎంపిసిలో 92, బైపిసిలో 90, సిఇసిలో 75 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. అలాగే సెకండియర్ ఎంపిసిలో 93శాతం, బైపిసిలో 100, సిఇసిలో78శాతఫలితాలు వచ్చాయన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను యాజమాన్యం అభినందించారు.

**ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో :** ఇంటర్ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు పొందారని ప్రిన్సిపాల్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. సెకండియర్‌లో 78మందికి గాను58మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్‌లో 41మందికి గాను 29మంది పాసయ్యారు. సెకండియర్ ఎంపిసిలో మమత 922, బైపిసిలో ప్రజిత్ కె రాయ్ 831, సిఇసిలో హేమలత 875, ఉర్దూ మీడియంలో జూహ ఐమాన్ 866, ఎంపిహెచ్‌డబ్ల్యులో శైలజ 929మార్కులు సాధించారు. అలాగే ఫస్టియర్ జనరల్, ఒకేషనల్‌లో 143మందికి గాను 77మంది విద్యార్థులు పాసయ్యారు.

## ముఖ్యమంత్రిసహాయనిధి చెక్కుల పంపిణీ

శాంతిపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



మండలంలోని నలుగురికి అనారోగ్యం రీత్యా ముఖ్య మంత్రి సహాయనిధి కింద మంజూరైన 7.55లక్షల చెక్కులను శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. గడ్దూరు నేత్రావతికి రూ 2లక్షలు, కొత్తూరు మోహన్‌కు 2.54లక్షలు, గుం జార్లపల్లి సుబ్రమణ్యంకు 1.95లక్షలు, చిన్నగాండ్లపల్లి ప్రవీణ్‌కు 1లక్ష మేర చెక్కులు అందించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, సర్పంచ్ విజయరామిరెడ్డి, నేతలు చంద్ర, రమేష్, నాగరాజు, రాజారెడ్డి, ఆనందరెడ్డి, మురుగన్, ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్‌కాలేజ్..మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

శాంతిపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్, ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో ఫస్టియర్‌లో 104మందికిగాను 75మంది, సెకండయర్‌లో 123మందికి గాను 112మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ తెలిపారు. సీనియర్ ఎంపిహెడ్బ్ల్యులో సంజన 961, నీలకంఠ 960, ఎంపిసిలో శ్రావణి 838, బైపిసిలో సుమయ 862, సిఇసిలో ఉదయ్‌కిరణ్ 913మార్కులు పొందారన్నారు. అలాగే ఫస్టియర్ ఎంపిహెచ్‌డబ్ల్యులో విజయలక్ష్మి 491,పల్లవి 490, ఎఅండ్‌టిలో భవాని 444, ఒఎలో యాసీన్ 459, ఎంపిసిలో వైష్ణవి 398, బైపిసిలో పార్థసారథి 350, సిఇసిలో సుష్మ 396మార్కులు సాధించారన్నారు.అలాగే ఎపి మోడల్‌లో స్కూల్‌లో ఫస్టియర్‌లో 113మందికి గాను 79మంది, సెకండియర్‌లో 96మందికి గాను 93మంది పాసయ్యారు. సెకండియర్ ఎంపిసిలో రాఘవేంద్ర 952, బైపిసిలో ఢిల్లీప్రియ 977, సిఇసిలో జ్యోతి 917, ఎంఇసిలో గోవిందమ్మ 823మార్కులు, ఫస్టియర్ ఎంపిసిలో యమున 438, బైపిసిలో శిల్ప 375, సిఇసిలో మీన 442, ఎంఇసిలో నిత్య నందిని 417మార్కులు సాధించారు.

## ఇంటర్ ఫలితాల్లో అబ్బురపరచిన ఆర్‌కె విద్యార్థులు



చిత్తూరురూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: నేడు ప్రకటించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో రుక్మిణి క్రిష్ణస్వామి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపుల నందు అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమంగా నిలిచారని కళాశాల కరస్పాండెంట్ డి.కె.బద్రీనారాయణ తెలిపారు. ప్రథమ సంవత్సరం బైపిసిలో పూజ( 434), జశ్విత (423), ఆశ (419), ఎంపిసినందు పూజశ్రీ(464), శ్యామ్‌చరణ్( 459), షాలిని( 458), లోకేష్ (458), శేషన్( 452), ఎంఇసినందు నాగగాయత్రి( 488), కెఆర్ నితిన్( 486), మనోజ్‌కుమార్ (485), గౌతమి( 485), వార్షిక్( 480), సిఇసినందు లావణ్య (465), సునీల్( 463), లిఖిత( 457) మార్కులు సాధించగా, సీనియర్ ఇంటర్ నందు ఎంపిసి విభాగంలో గుణశ్రీ(989), ముంతాజ్ మొహశీన (985), హేమంత్‌కుమార్ (977), భావన (973), హేమలత (971), కీర్తిక ( 971), ఎంఇసినందు పవిత్రసాయి (977), హితేష్ (965), మోహనదుర్గ( 960), అంజుమ్ (951), బైపిసినందు సుమలత (979), సిద్దిక (969), ఆఫ్రీన్ ( 965), ఎన్ ఎస్ తనుశ్రీ( 923)మార్కులు సాధించారని పేర్కొన్నారు. అలాగే ఈ విద్యాసంవత్సరం నుంచి ఎంబైపిసి, ఉచిత కంప్యూటర్ శిక్షణ, స్పోకన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ డికె బద్రీనారాయణతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్‌బాబులు అభినందించారు.

## గుర్తు తెలియని వాహనం డీకొని వృద్దుడు మృతి

తవణంపల్లె, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:

గుర్తు తెలియని వామనం డీకొని వృద్దుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కాణిపాకం-చిత్తూరు రహదారిలోని సీడీఎం కళ్యాణ మండపం వద్ద శుక్రవారం రాత్రి జరిగింది. స్థానిక పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. మండలంలోని సరకల్లు దళితవాడకు చెందిన కాలెయ్య(65) అనే వ్యక్తి కాణిపాకం ఆలయ దర్శనార్థం గురువారం ఇంటి నుండి బయలు దేరి వెళ్ళాడు. కాణిపాకం దర్శనం చేసుకుని శుక్రవారం రాత్రి సుమారు 10 గంటలకు నడచి ఇంటికి తిరిగి వస్తుండగా సీడీఎం కళ్యాణ మండపం వద్ద గుర్తు తెలియని వాహనం డీకొంది. దీనితో కాలెయ్యకు తీవ్రగాయాలయ్యాయి. ఇతన్ని 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి 12 గంటలకు మృతిచెదాడు. ఈమేరక కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## సిఎం చంద్రబాబు నేడు కుప్పం అధికారులతో సమీక్ష

కుప్పం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కుప్పంలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు కుప్పం అభివృద్ధిపై రూపొందించిన విజన్ 2029పై కుప్పంతో పాటు జిల్లా స్థాయి అధికారులతో ఆదివారం రాజధాని అమరావతిలో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యేందుకు ఇప్పటికే ఆయా శాఖల అధికారులు అమరావతి పయనమయ్యారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ హాజరు కానున్నట్లు తెలిసింది.

## ఇంటి..ఖాళీ స్థలాల పన్నులపై ఐదుశాతం రాయితీ

కుప్పం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



2025-26సం॥కు సంబంధించి ఇంటిపన్ను, ఖాళీ స్థలాల పన్నులను ఏప్రిల్ 30లోగా చెల్లిస్తే ప్రభుత్వం ఐదు శాతం రాయితీ సౌకర్యం కల్పించిందని కుప్పం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు. 31.03.2025వతేది వరకు బకాయిలు ఉన్న వారు ఈఏడాది ఏప్రిల్ 30లోగా పూర్తిగా చెల్లిస్తే వారికి అపరాధ రుసుంలో యాభైశాతం రాయితీ సైతం కల్పిస్తున్నట్లు చెప్పారు. కుప్పం పురపాలక సంఘం పరిధిలో ఉన్న పన్ను బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని సెలవురోజుల్లోనే కార్యాలయంలో కౌంటర్ పనిచేస్తుందన్నారు. పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వంచే శ్రీతిరుపతి గంగమ్మ జాతర నిర్వహణ కమిటీ

కుప్పం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

జిల్లాలో ప్రసిద్ధి చెందిన కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ జాతర మే నెలలో జరగనున్న విషయం విదితమే. ఈ జాతర నిర్వహణకు సంబంధించి రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ రామచంద్ర మోహన్ పదకొండు మందితో కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బిఎంకె రవిచంద్రబాబు, శారదమ్మ కొండస్వామి,నరేష్, సింధురాజ్‌కుమార్, మ ంజుల మణి, సంతోషమ్మ జయరాంనాయుడు, మహేష్, వినాయకన్, వెన్నెల శరవణ, లక్ష్మి, జ్యోతీష్‌లను జాతర కమిటీలో నియమించారు. కాగా ఆలయ ఇఒ స ంబంధిత కమిటీతో సమన్వయం చేసుకుని అమ్మవారి జాతరను విజయవంతంగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో ఆదేశించారు. మే 25వతేది వరకు ఈ కమిటీ కొనసాగనుంది.

## ఇంటర్ ఫలితాల్లో కెజెసి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు

కుప్పం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ఇంటర్ పరీక్షా ఫలితాల్లో కుప్పం జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు బిసిఎన్ విద్యాసంస ్థల వ్యవస్థాపకులు బిసి నాగరాజ్ తెలిపారు. ఇంటర్ సెకండియర్ ఎంపిసిలో గగన 985/1000, బైపిసిలో దీపక్ 982/1000,సిఇసిలో ఫైజా 947, ఎంఇసిలోఅనుతేంద్రాల్ 911మార్కులు సాధించారన్నారు. అలాగే ఫస్టియర్ ఎంపిసిలో రాశి , నిత్యనందిని 462/470, బైపిఆసిలో చిత్ర 432/440, ఎంఇసిలో నయనశ్రీ 488/500, సిఇసిలో గీతాంజలి 476 మార్కులతో టాపర్లుగా నిలిచారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను అభినందించారు. కాలేజ్ ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్ విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసి అభినందించారు.

## ఇంటర్‌లో ఐఆర్ఎం విద్యార్థుల విజయకేతనం

కుప్పం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



స్థానిక ఐఆర్ఎం జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యా ంకులు సాధించినట్లు కళాశాల ఛైర్మన్ బిఎం దయానిధి తెలిపారు. ఇంటర్ సెకండియర్ ఎంపిసిలో శ్రేయ 985/1000మార్కులు, మౌనిక 955, మోహిత 950, బైపిసిలో మేఘన 930, కోమల 911, సహన909, సిఇసిలో నందిని 925, రాగిణి 918, గుణవర్షిణి 912, ఎంఇసిలో ధనుష్897మార్కులు సాధించారన్నారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపిసిలో సుప్రియ 460/470, సాయిచరణ్ 447, యశ్వంత్ 406, బైపిసిలో ఉమేసబా 394/440,యశస్విని 386,హరిప్రియ 351, ఎంఇసిలో విద్యాధరిణి 452, విద్యరెడ్డి 427, సిఇసిలో పూర్ణిమ 460, పల్లవి 450, నందిని 443మార్కులు సాధించారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను ఛైర్మన్ అభినందించారు.

## ఇంటర్‌లో కుప్పం టాపర్‌గా వికాస్ విద్యార్థులు

కుప్పం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త



ఇంటర్ ఫలితాల్లో వికాస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు కుప్పం పట్టణ టాపర్లుగా నిలిచి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు కాలేజ్ ఛైర్మన్ డా॥ మంజునాథ్‌బాబు తెలిపారు. సీనియర్ బైపిసిలో అర్షియా 983/1000, సుమిత్ర 971మార్కులు సాధించారన్నారు. ఎంపిసిలో మేఘనప్రియ 981, చిత్ర 961, హర్షిత 931, సిఇసిలో నాగవేణి 934, అరుణ్ 914మార్కులు సాధించారన్నారు. జూనియర్ బైపిసిలో నదియా 420/440, సిఇసిలో జ్యోతిక 468, ఎంపిసిలో గాయత్రి 435, ముకుంద 431, శిరీష 429, పూజిత 418, వేణుగోపాల్ 414మార్కులు సాధించారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను ఛైర్మన్ డా॥ మంజునాథ్‌బాబు, ప్రిన్సిపాల్ రాజశేఖర్ అభినందించారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

కల్లూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త

పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పౌర్ణమి శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేసి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. హనుమాన్ జయంతి ఏడాదికి రెండు సందర్భాల్లో జరుపుకుంటారు చైత్ర శుద్ధ పౌర్ణమి హనుమంతుడు లంకలో సీతమ్మ అమ్మవారిని కనుగొని ఆ నగరాన్ని దహనం చేసిన రోజు ఆ ఘట్టానికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఈ తిధిని హనుమాన్ విజయోత్సవం లేదా జయంతిగా జరుపుకుంటారు. ఇక పరాశర సంహిత ప్రకారం వైశాఖమాసం బహుళపక్ష దశమి రోజున స్వామి వారు జన్మించారు. ఈ తిధిని జయంతిగా జరుపుతారు. ప్రతి సంవత్సరం రెండుసార్లు జయంతి జరపడం వలన ప్రతి సంవత్సరం రెండుసార్లు హనుమాన్ జయంతిని భక్తులు జరుపుకుంటారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రూ.4 లక్షలు ఆదాయం

పుంగనూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త




పుంగనూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం శనివారం ఒక్కరోజే రూ.4లక్షలు ఆదాయం సాధించింది. రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు రెండవ శనివారం కూడా పని దినముగా ప్రభుత్వం ప్రకటించడంతో పూర్తిగా పనిచేసింది. శనివారం ఒక్కరోజే 12 రిజిస్ట్రేషన్లు, ఒక పెళ్లి రిజిస్ట్రేషన్ జరిగిందని, ప్రభుత్వానికి చలాన రూపంలో రూ.4,06,081 ప్రభుత్వానికి ఆదాయం సమకూరినట్లు పుంగనూరు ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్ అహ్మద్ బాషా మీడియాకు తెలియజేశారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

పూతలపట్టు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



ప్రభుత్వం ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు పరీక్షా ఫలితాలు విడుదల చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పూతలపట్టులో సెకండ్ ఇయర్ 94 ఉత్తీర్ణులయ్యారు, ఫస్ట్ ఇయర్ 58 కాలేజీలో టాపర్స్ వివరాలను కళాశాల ప్రిన్సిపల్ వి.రమేష్ ఆధ్యాపకులు జీవి సత్యనారాయణ తెలియజేశారు.

## ఇంటర్‌లో మెరిసిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

-కార్పోరేట్‌లకు ధీటుగా రాబట్టిన మార్కులు

-ఫలితాల్లో బాలికలదే హవా



**చౌడేపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త** ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు రాణించారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ఉత్తీర్ణత, మార్కులు సాధించడంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు సఫలీకృతులయ్యారు. ఇంటర్ ఫస్టీయర్‌లో 76శాతం, సెకండీయర్‌లో 92శాతాన్ని ఉత్తీర్ణత సాధించి అందరి మన్నలను పొందారు. ద్వితీయ సంవత్సరంలో ఎస్.సానియా ఎంపిసి విభాగం నందు 924మార్కులు, బైపిసి విభాగంలో టి.నందిని 910, సిఇసిలో ఎన్.జశ్వంత్ 833, హెచ్ఇసిలో పి.కోమల 634మార్కులతో ప్రతిభను కనబరారు. అదే విధంగా ఫస్టీయర్‌లో జి.సంతోష్ ఎంపిసిలో 369, ఇ.ఆయేషా బైపిసిలో 389, సిఇసిలో టి.లహరి 466, ఆర్.రాజశేఖర్‌రెడ్డి హెచ్ఇసిలో 290మార్కులను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ జయప్రకాష్, అధ్యాపకులు బాలాజీ, సుబ్బయ్య, యశోదమ్మ, సుబ్రమణ్యం తదితరులు అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో శ్రీచైతన్య ప్రభంజనం

తిరుపతి విద్య ఏప్రిల్ 12 ప్రభాత వార్త



ఇంటర్ బోర్డు నేడు ప్రకటించిన 2025 ఫలితాలలో రాష్ట్రస్థాయిలో టాప్ మార్కులతో ఎప్పటిలాగానే శ్రీచైతన్య విద్యాసంస్థలు అగ్రస్థానంలో నిలబడటం జరిగింది. సీనియర్ ఇంటర్ ఎంపీసీ,బైపిసి ఫలితాలలో 1000 మార్కులకు గాను గణేష్ రెడ్డి 990 సాత్విక 990 ప్రణవి 990 హారిక 990 ప్రశాంత్ రెడ్డి 989, దివ్యశ్రీ 989 స్పందన 989 నవీన్ 989 వంటి టాప్ మార్కులతో పాటు 980 పైన 215 మంది, అలాగే 950 పైన 1120 మరియు 900 పైన 2618 మంది నిలిచారు.జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీలోలో 470 మార్కులకు గాను తన్మయి 46 దివ్య శరణ్య 465 జాహ్నవి 465 హంసలేఖ 465, వంటి టాప్ మార్కులతో పాటుగా 450 పైగా 416 మంది 400 పైగా 2416 మంది విద్యార్థులు నిలిచారు. బైపీసీ విభాగంలో 440 మార్కులు గాను అభిజ్ఞ రెడ్డి 434,హర్షిత 434 వంటి ఉత్తమ మార్కులతో పాటు 420 కి పైగా 48 మంది 400కు పైగా 381 మంది విద్యార్థులు నిలిచారు.పోటీ పరీక్షలలో టాప్ ర్యాంకుల సాధనే ధ్యేయంగా కృషిచేస్తూ, ఇంటర్మీడియట్ పరీక్షలలో కూడా టాప్ మార్కుల సాధన అనేది సంస్థ యొక్క విశిష్ట ప్రణాళికలు, ఉత్తమ మెటీరియల్స్, అధ్యాపకుల నిరంతర కృషి ప్రోత్సాహం అని ఆ సంస్థల డైరెక్టర్స్ సుష్మా, నాగేంద్ర తెలిపారు.ఈ ఘనత సాధించిన విద్యార్థిని,విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య తిరుపతి శాఖ ఎ.జి.యం.బి.వి. ప్రసాద్, అలాగే డీన్లు కె.యల్.జి.ప్రసాద్, రామమోహన్రావు, శ్రీనివాసరాజు,భాస్కర్ తో పాటు ప్రిన్సిపాల్స్ అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో బివికె జూనియర్ కళాశాల ప్రతిభ

తిరుపతి విద్య ఏప్రిల్ 12 ప్రభాత వార్త



ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో తిరుపతిలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ అమరావతి ఐఐటి అకాడమీ బి వి కె జూనియర్ కళాశాల విజయ దుందుభి మ్రోగించింది. ఈ విజయాలు సాధించడానికి దోహదపడిన అధ్యాపకులకు అధ్యాపకేతర సిబ్బందికి విద్యార్థులు తల్లిదండ్రులకు కళాశాల చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు జూనియర్ బైపీసీలో ఎం మోక్ష శ్రీ 435 ఎం ఆస్కార్ అహ్మద్ 433 జూనియర్ ఎంపీసీలో దమీర హానిష్ 463 ప్రియదర్శిని 463 బాషిత యాదవ్ 463 వెంకట చైతన్య 462. మారం రెడ్డి రమ్య 462,నేత్ర 462,గగన్ రెడ్డి 461,దీపిక 461, ఉషస్విని 461,మోనిష్ 460, ఇషా భవ్య శ్రీ 460, జేఎన్ హర్ష 460 మార్కు సాధించారు.సీనియర్ ఇంటర్లో బండి తేజస్వి 989,బల్లాపురం అరుణ్ కుమార్ రెడ్డి 987, కీర్తన్ రెడ్డి 987, సాయి నికిత 987,సిద్ధవటంనందిని 987 పై అనూష 986 మార్కులను సాధించినట్లు డైరెక్టర్ పార్థివ్ రెడ్డి తెలిపారు

## ఇంటర్ ఫలితాలలో ఎస్ డి హెచ్ ఆర్ టాప్

తిరుపతి విద్య ఏప్రిల్ 12 ప్రభాత వార్త



స్థానిక న్యూ బాలాజీ కాలనీలోని ఎస్ డిహెచ్ ఆర్ జూనియర్ కళాశాల నందు నేడు విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.అందులో ద్వితీయ సంవత్సరము గాను ఎంపీసీ గ్రూప్ నందు ఎ యువ శ్రీ 1000 మార్కులకు గాను 960 మార్కులు,బైపిసి గ్రూప్ నందు పి హర్షిత 1000 మార్కులు గాను 950 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 35 మంధికి పైగా విద్యార్థులు 900 పైగ మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం నందు ఎంపీసీ గ్రూప్ నందు ఎం ప్రణతి 470 మార్కులు గాను 446 మార్కులు,సీఈసీ గ్రూప్ నందు ఎన్ హర్షిత 500 మార్కులు గాను 460 మార్కులు సాధించారు. అలాగే 30 మంది పైగా విద్యార్థులు 400 పైగా మార్కులు లు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డివిఎస్ చక్రవర్తి రెడ్డి అభినందించారు.

## పేట ప్రభుత్వ కళాశాల విద్యార్థి ప్రతిభ



శ్రీకాళహస్తిరూరల్,ఏప్రిల్ 12 ప్రభాతవార్త

శనివారం ప్రభుత్వం విడుదల చేసిన మొదటి, రెండవ సంవత్సరం ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినులు తమ ప్రతిభను చాటారు.ఈ నేపథ్యంలో ఏర్పేడు మండలం పాపానాయుడుపేట జూనియర్ కళాశాల విద్యార్థినిలు తమ ప్రతిభను చాటి ప్రశంసలందుకున్నారు. అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఆర్ఐఓ జివి ప్రభాకర్‌రెడ్డి అభినందించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో కే.గౌతమి వెయ్యికి 969 మార్కులు సాధించి కళాశాల ఫస్ట్‌గా నిలిచారు. 983 మార్కులు సాధించిన ఏ.మానస ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 470 మార్కులకు గాను 420 మార్కులు వి.కుమారి సాధించింది, ఎన్.జగదీష్ 418 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. మూడవ స్థానంలో ఏ.సుస్మిత 413 మార్కులు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 93శాతం మొదటి సంవత్సరం పరీక్షల్లో 51 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

## జనసేనాని విమర్శిస్తే రోడ్డుపై తిరుగలేవు

తిరుపతి,ఏప్రిల్ 12ప్రభాతవార్త:



డిప్యూటీ సిఎం, జనసేనాని పవన్‌కల్యాణ్‌ను విమర్శిస్తే రోడ్లపై తిరగలేవని మాజీ ఎంఎల్ఏ భూమనపై ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు ఘాటుగా స్పందించారు. పవనానందస్వామి అని పవన్‌కల్యాణ్‌ను వ్యంగ్యంగా విమర్శించడం, తప్పుడు ఆరోపణలు చేయడం మంచిదికాదన్నారు.ప్రజలు ఓటుతో చీకొట్టినా నోటికి వచ్చినట్లు మాట్లాడటం మానుకోవాలన్నారు.ఈ మీడియా సమావేశంలో జనసేనపార్టీ నేతలు రాజారెడ్డి, బాబ్జీ ,మహేశ్‌యాదవ్, సుధాకర్, ఆనంద్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమం రద్దు

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త ః

ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో,రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ఈనెల 14న సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కారణంగా ఉండదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా కేంద్రానికి, రెవెన్యూ డివిజన్ మండల కేంద్రాలకు ఈ నెల 14న సోమవారం అర్జీలతో అర్జీదారులు, ఫిర్యాదు దారులు, బాధితులు రావద్దని కలెక్టర్ పేర్కొన్నారు.

## సత్తాచాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు

బాలికల ప్రతిభతో "రాజశేఖరుడి" స్వప్నసాకారం

టాపర్స్‌గా పి.అపర్ణ 982, టి.సంజన 461



**చంద్రగిరి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** చారిత్రాత్మక చంద్రగిరిలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభా పాఠవాలతో అత్యుత్తమ ఫలితాలను సాధించడంలో సత్తా చాటుకున్నారు. బాలికలు అన్ని రంగాలలో విశేషంగా రాణించాలనే మేధావుల ఆలోచనలకు ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి మరింత పదును పెట్టడం ద్వారా బాలికల ప్రతిభ తోడుకావడంతో స్వప్నాన్ని సాకారం చేసుకున్నారు. శనివారం విడుదలైన ఇంటర్మీడియెట్ ఫలితాలలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థినుల వివరాలను ప్రిన్సిపాల్ ఈ మేరకు వెల్లడిస్తూ తన హర్షాన్ని వ్యక్తం చేశారు. ఎస్.అపర్ణ 982/1000 ఎంపిసి జిల్లా టాపర్‌గా, టి.మధుమతి 971 బైపిసి, జి.మనస్విని 954 సిఈసి, బి.భారతి 931 సిజిటి, బి.హేమావతి 942 ఓఎ, జి.వర్ష 966 ఎన్‌డి ఎంపిహెచ్‌డబ్ల్యు మార్కులతో సెకండియ్యర్ టాపర్స్‌గా నిలిచి శుభాకాంక్షలు అందుకున్నారు. అదేవిధంగా ఫస్ట్ ఇయ్యర్ ఫలితాలలో కె.ధనలక్ష్మి 431/440 బైపిసి జిల్లా టాపర్‌గా, టి.సంజన 461/470 ఎంపిసి జిల్లా టాపర్‌గా, ఆర్.అనుప్రియ 442/500 సిఈసి, జి.మునిరమ్యశ్రీ 472/500 సిజిటి జిల్లా టాపర్‌గా, ఎన్.అనూష 489/500 ఓఏ జిల్లా టాపర్‌గా, పి.ప్రియ 484/500 ఎంపిహెచ్‌డబ్ల్యు తమ అత్యుత్త సామర్థ్య ఫలితాలతో శభాష్ అనిపించుకున్నారు.

## లోకమాతలతో త్రిమూర్తుల కల్యాణం

రేణిగుంట ఏప్రిల్ 12 ప్రభాతవార్త



రేణిగుంట మండలం గాజుల మన్నద్య శ్రీ కామాక్షి సమేత శ్రీ మూలస్థానేశ్వర ఆలయంలో చైత్ర శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం సాయంత్రం లోకమాతల కళ్యాణం త్రిమూర్తులతో వైభవంగా జరిగింది. పెళ్లి కుమార్తెలుగా చదువుల తల్లి శ్రీసరస్వతి, సిరుల తల్లి శ్రీమహాలక్ష్మి, జగత్ రక్షిణి శ్రీ పార్వతి మాత ముస్తాబయ్యారు. శ్రీసరస్వతి దేవిని సృష్టికర్త శ్రీ బ్రహ్మదేవుడు, శ్రీ మహాలక్ష్మి స్థితికర్త శ్రీ మహావిష్ణువు, శ్రీ పార్వతి దేవిని లయకారకుడు శ్రీ పరమశివుడు పెళ్లి కుమారులుగా అలంకరించుకొని వివాహం చేసుకున్నారు. ఈ వివాహం వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలతో ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సురభి గో రక్షణ శాల నిర్వాహకులు ప్రతాప స్వామీజీ ఆలయ నిర్వాహకుడు జువ్వల ధనుంజయ రెడ్డి సమక్షంలో జరిపించారు. గుడి పూజారి దక్షిణామూర్తి త్రిమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రిమూర్తుల కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు కల్యాణ విందు భోజనాన్ని వడ్డించారు. కళ్యాణ తలంబ్రాలు అక్షితల రూపంలో భక్తులకు అందజేశారు.

## 15న జాబ్‌మేళను విజయవంతం చేయండి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మాజీ మంత్రి, శాసనసభ్యుడు స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా ఈ నెల 15న జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి శనివారం తెలిపారు.కూటమి ప్రభుత్వం లక్ష్యం నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పించటం.ఈ నేపథ్యంలో ఈ నెల 15న భారీ ఎత్తున 20 కంపెనీలతో ఉపాధి కల్పనకు చర్యలు తీసుకున్నామన్నారు.ఈ జాబ్‌మేళాను విజయవంతం చేయటానికి నిరుద్యోగ యువతి యువకులు కృషి చేయాలన్నారు.

## తిరుపతి ఎన్.ఆర్.ఐ. విజయకేతనం



తిరుపతి విద్య ఏప్రిల్ 12 ప్రభాత వార్త

శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియెట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఫలితాలలో తిరుపతి ఎన్.ఆర్.ఐ. జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.ఈ విజయాలు సాధించడానికి కారకులైన అధ్యాపకులను,అధ్యాపకేతర సిబ్బందిని, విద్యార్థుల తల్లిదండ్రులను ఎన్.ఆర్.ఐ.విద్యాసంస్థల ఛైర్మన్ ఆలపాటి రవీంద్ర,సెక్రెటరీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ , డైరెక్టర్ కల్లూరి భాస్కరరావు అభినందనలు తెలియజేశారు.అద్భుత ఫలితాలు సాధించిన మా విద్యార్థులు జూనియర్ ఎంపిసి కె. నందిని 465/470,కె. సోఫియా 464/470,కె. కీర్తన464/470, జె.లిఖిత 464/470,460 మార్కులకుపైగా సాధించిన విద్యార్థులు 18 మంది.జూనియర్ బైపిసి లో ఏ అపర్ణ 435/440, ఎస్.అపర్ణ 431/440,ఎం. ప్రణిత 431/440,430 మార్కులకుపైగా సాధించిన విద్యార్థులు 6 మంది సాధించారని తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో పేదింటి విద్యా కుసుమం



విజయపురం, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:

మండలంలోని కొత్త ఇళ్ళత్తూరుకు చెందిన సుబ్రహ్మణ్యంరాజు, మునెమ్మ దంపతుల కుమారుడు సాల్వ నవీన్ ఇంటర్‌లో 989 మార్కులు సాధించారు. 1 నుంచి 10 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఇంటర్ తిరుపతిలో ప్రైవేటు కళాశాలలో చదివి 98.9 శాతం సాధించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థిని అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో సీకాం విజయదుందుభి.

తిరుపతి విద్య ఏప్రిల్ 12 ప్రభాత వార్త



ఇంటర్మీడియట్ ఫలితాల్లో సీకాం విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారాని సీకాం కళాశాల చైర్మన్ సురేందర్ రెడ్డి తెలిపారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఈ.జాహ్నవి 500 మార్కులు గాను 487 మార్కులు తెచ్చుకుని స్టేట్ ర్యాంకు సాధించిందని కళాశాల డైరెక్టర్లు టీ తేజస్వరూప్, టీ ప్రణీత్ స్వరూప్ తెలిపారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో సాధించిన విద్యార్థులు పి లక్ష్మి 478, బి సౌమ్య 461 డి ఇందురేఖ 459 కె తనిష్క 458,బి వెంకట్ శశాంక్ 444,హేమ చరణ్ 420, ద్వితీయ సంవత్సరంలో నేహా 949, టి వర్ష 942 బి వైష్ణవి 936 ఎన్ విజయ్ కుమార్ 93 ఎన్ సుహానా సిమ్రాన్ 932 సి దినేష్ 929 ఏ సుప్రజ 925 మార్కులు సాధించారని ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు వారి అభ్యున్నతికి కృషి చేసిన ఉపాధ్యాయులకు కళాశాల డైరెక్టర్లు తేజస్వరూప్,ప్రణీత్ స్వరూప్,అధ్యక్షులు జయలక్ష్మి, ప్రిన్సిపాల్లు జ్యోతీశ్వర బాబు నాయుడు,కలందర్ అభినందించారు.

## గురుకుల(బాలికల) పాఠశాలలో 92 శాతం ఉత్తీర్ణత



పుత్తూరు రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:

పుత్తూరు మండలంలో గోపాలకృష్ణా పురం డాక్టర్ బీఆర్అంబేద్కర్ గురుకుల (బాలికల) పాఠశాలలో విద్యార్థులు 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీలో 27 మంది విద్యార్థులు హాజరు కాగా 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. హెచ్ఈసీలో 17 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా ఇందులో 15 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీలో 23 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 22 మంది ఉత్తీర్ణత సాధించారు. హెచ్ఈసీలో 18 మంది విద్యార్థులకు గాను 16 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 92 శాతం సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం సీఈసీలో ఎం.మోహన్(479), పి.ధరణి(477), హెచ్ఈసీలో వై.చంద్రిక(453), ఎన్.జాని(415), ద్వితీయ సంవత్సరం సీఈసీవో ఎం.నిఖిత(942), ఇ.చెంచులోకిత(933), హెచ్ఈసీలో పి.శిరీష(927), ఎం.లోకేశ్వరి(903) మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. వీరిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## జలకన్యల ఎగ్జిబిషన్ ప్రారంభం



*తిరుపతి విద్య ఏప్రిల్ 12 ప్రభాత వార్త* భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఆధ్వర్యంలో డీబీఆర్ రోడ్డులోని యాలమూరి పార్క్ వద్ద నూ ఏర్పాటు చేసిన జలకన్యల వినోదాల ఎగ్జిబిషన్ ను శనివారం రాత్రి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై జలకన్యల వినోదాల ఎగ్జిబిషాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ప్రజలకు చక్కటి అందించే అమఏరా చేయడం అభినందనీయనున్నారు .ప్రజలందరూ ఎగ్జిబిషన్ ను తిలకించి ఆనందాన్ని వినోదాన్ని ఆశ్వాదించాలని కోరారు. భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ అధినేవ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ మునుపెప్పుడూ లేని విధంగా 300 అడుగుల మెయిన్ గేట్ తో పాటు దేశ విదేశాల నుంచి తెప్పించిన విదేశీయులచే మనస్సును,ఉత్సాహపరిచే రీతిలో జలకన్యుడు. జలకన్యల విన్యాసాలుతో ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాక అండర్ వాటర్ టన్నల్లో వివిధ రకాల అందమైన, అరుదైన చేపలతో మనందరినీ మంత్రముగ్ధుల్ని చేసే ఫిష్ ఎక్వేరియం, స్కూట డైవింగ్ కనువిందు చేసే రీతిలో ఏర్పాటు చేశామన్నారు. వీటితో పాటు పిల్లలకు, పెద్దలకు సంధ్యావేళ చక్కటి ఆటవిడుపు, యువతకు విజ్ఞానం, వినోదం, విహారం పంచే విధంగా ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నంగారి రమణ, కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో నారాయణ ప్రభంజనం

తిరుపతి విద్య ఏప్రిల్ 12 ప్రభాత వార్త



ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో తమ సత్తా చాటారని డీజీఎం జే కొండలరావు తెలిపారు.జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎన్ మహిత్,జతిన్ భరద్వాజ్ విజ్ఞారెడ్డి, ఆచారి సిద్దు జవహర్ జీ.నివేదిత,సి మనోజ్ కుమార్ లు 470 మార్కులు గాను 466 మార్కులు,బైపిసి విభాగంలో పాటూరి అక్షయ 440 గాను 436 మార్కులు, సీనియర్ ఇంటర్ విభాగంలో కే.షణ్ముఖప్రియ 1000కి 991 మార్కులు సాధించారని తెలిపారు, జూనియర్ ఇంటర్ విభాగంలో ఆరుగురు విద్యార్థులు 466 మార్కులు సాధించారని,465 మార్కుల పైన 39 మంది,460 మార్కులు పైన 379 మంది,450 మార్కులు పైన 938 మంది సాధించారని మరియు బైపీసీ విభాగంలో 435 మార్కులు పైన ఐదుగురు 431 పైన 29 మంది 420 మార్కుల పైన 74 మంది సాధించారని తెలిపారు. సీనియర్ ఇంటర్ విభాగంలో 8 మంది 990 మార్కుల పైన 251మంది విద్యార్థులు 980 మార్కుల పైన572 మంది విద్యార్థులు 970 మార్కులు పైన, 1199 మంది విద్యార్థులు 950 మార్కుల పైన సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను డీన్లు, ప్రిన్సిపాల్లు అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎస్ పి డబ్ల్యూ విజయ దుందుభి.

తిరుపతి విద్య ఏప్రిల్ 12 ప్రభాత వార్త



ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరచి 93 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి తెలిపారు. టీటీడీ యాజమాన్యం రూపొందించిన నిర్దిష్ట ప్రణాళికలను అనుసరించి ప్రిన్సిపల్ నిశిత పర్యవేక్షణలో అధ్యాపకుల సమిష్టి కృషితో ఈ ఫలితాలని సాధించగలిగారని టిటిడి డీఈఓ విజయలక్ష్మి అభినందించి,కళాశాల టాపర్ పి వంశిక ను(బాలమందిరం) ఎమ్ పి సి 982 ప్రత్యేకంగా అభినందించారు.ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థి నిలు 1340మంది పరీక్ష రాస్తే అందులో 708మంది డిస్టిన్ సన్స్, 290 మంది ప్రథమ శ్రేణి, 108 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.అన్ని సబ్జక్ట్స్ లలో 786మంది అవుట్ ఆఫ్ మార్క్స్ సాధించారు.ప్రథమ సంవత్సరం టా పర్స్ విద్యార్థినిలు ఎన్.దివ్య 432బైపీసీ టి ఎమ్,ఎంసి మృదుల ఎమ్ పి సి 461ఎన్ లావణ్య ఎమ్ పి సి 461 జి స్రవంతిఎమ్ ఈ సి 485 బి అనిత బైపీసీ ఇ ఎమ్ 431సి అరుణ బైపీసీ ఇ ఎమ్ 431 ఎ చాందిని బై పి సి ఇ ఎమ్ 427 వై లావణ్య బైపీసీ ఇ ఎమ్ 427 యు నవ్య బైపిసి ఇ ఎమ్ 425 మార్కులు సాధించారు.వీరందరిని ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించి రాయబోయే ప్రవేశ (ఎంట్రన్స్ )పరీక్షలు నీట్, జేఈఈ,లా సెట్,తదితర వాటిల్లో కూడా రాణించాలని ప్రోత్సహించారు.

## ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత



పుత్తూరు రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:

పుత్తూరులోని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళావాల ఇంటర్ ఇంటర్ ఫలితాల్లో భాగంగా ద్వితీయ సంత్సరం 63 శాతం, మొదటి సంవత్సరం 42 శాతం ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రెడ్డి తెలియజేశారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 160 మంది పరీక్షకు హాజరు కాగా 67 మంది, ద్వితీయ సంవత్సరం 153 మంది పరీక్షకు హాజరు కాగా 97 మంది ఉత్తీర్ణత సాధించారు. కళాశాల ద్వితీయ సంవత్సరంలో ఏ.ప్రేమకుమార్(977) మార్కులతో ప్రథమ స్థానం సాధించారు. ఛత్రపతి(960), ఎంపీసీలో మోహన్‌కుమార్(932), సి.శివ(955), ఎన్.లీలాప్రసాద్(910) మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో కె.గౌతమ్(491) మార్కులతో సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. ప్రతిభకనబరచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

# తిరుపతి డివిజన్

## ఇంటర్ ఫలితాల్లో పుత్తూరులో శ్రీ వేద ఫస్ట్

పుత్తూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :



ఇంటర్ ఫలితాల్లో శ్రీ వేద జూనియర్ కాలేజీ విద్యార్థులు పుత్తూరు పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలకు సంబంధించి టి.తులసి 989/1000 సాధించారు. ఇదే విభాగంలో రమ్యశ్రీ 987, మోనిషా 987, జెస్సికా 987, సుప్రియ 987, మౌనిక 987 మార్కులు పొందారు. బైపిసి ఫలితాల్లో సి.కీర్తి 989/1000, ఎఫ్.భాను 988 మార్కులు సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో చెంచు గగన 465/470, కె.ఎ.పవన్ 465, బైపిసి గ్రూప్‌లో పి.పవన్ 435/440, ఎంపిసి గ్రూప్‌లో గణేష్ 483/500 మార్కులు పొందారు. అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ, విద్యార్థులను శ్రీ వేద విద్యాసంస్థల ఛైర్మన్ సి.బాలసరస్వతి, డైరక్టర్లు ఎం.వేదవ్యాస్, సి.నారాయణబాబు అభినందించారు. ఫలితాల సాధనకు కృషి చేసిన ప్రిన్సిపల్స్ ఖాజా పీర్, సనత్‌కుమార్ తదితర అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో హిమజ విద్యార్థుల ప్రతిభ



**పుత్తూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని హిమజ జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలకు సంబంధించి వి.కీర్తన 977/1000, జె.భానుశ్రీ 960 మార్కులు సాధించారు. బైపిసి ఫలితాల్లో వి.దివ్యదర్శిని 968/1000, సి.టోనీ జాస్మిన్ 955 మార్కులు సాధించారు. సిఇసి విభాగంలో ఎం.హరిణి 935/1000, ఎ.తేజ 885 మార్కులు పొందారు. అలాగే ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో ఇ.ముఖేష్ రాజ్ 464/470, బి.త్రిష 450, బైపిసి గ్రూప్‌లో డి.అఫ్రోజ్ 423/440, ఎం.హాసిని 413 మార్కులు పొందారు. సిఇసి విభాగంలో ఎ.శరణ్ 468/500, కె.దినీష 446 మార్కులు సాధించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ, విద్యార్థులను హిమజ విద్యాసంస్థలఛైర్మన్ ఎం.సురేంద్రరాజు, ఛైర్ పర్సన్ ఎం.నిషిధ రాజు, ప్రిన్సిపల్ శ్రీధర్ అభినందించారు.

## వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఓబుల్‌రెడ్డి

తిరుపతి, ఎఫ్రిల్12 ప్రభాతవార్త:



వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా చంద్రగిరి నియోజకవర్గం రామాపురానికి చెందిన ఓబుల్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి అధినాయకత్వం నియామక ఉత్తర్వులను జారీ చేసింది. ఎస్వీ యూనివర్శిటీలో పిజీ, పిహెచ్‌డి పూర్తి చేసిన ఓబుల్‌రెడ్డి సుదీర్ఘకాలం విద్యార్థి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. గతంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరించారు.

## వేసవిలో ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టండి



–జనసేన నేత పసుపులేటి హరిప్రసాద్

తిరుపతిరూరల్, ఎఫ్రిల్12 ప్రభాతవార్త:

వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని జనసేన నేత డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలి పారు. శనివారం ముత్యాలరెడ్డిపల్లి సీతమ్మ రోడ్డులో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చుటకు చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిలో కాటన్ వస్త్రాలు ధరిం చాలని, టోపి పెట్టుకోవాలని,చెప్పులు తప్పనిసరిగా ధరించాలని, కొబ్బరి నీళ్లు, ఫ్రూట్ జ్యూస్‌లు, నీళ్లు అధికంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ ఐయ్యంగారి బాలసుబ్రమణ్యం, జనసేన 22వ వార్డు అధ్యక్షుడు ప్రభు, మౌళి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ ఇంటర్‌లో 91 శాతం ఉత్తీర్ణత



**వడమాలపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** వడమాలపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ విద్యార్థులు 91 శాతం,జూనియర్ఇంటర్ విద్యార్థులు 79 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ చంద్రమ్మ తెలిపారు. సీనియర్ ఇంటర్ విద్యార్థులు 123 మందికి గాను 112 మంది పాసయ్యారని, ఎంపీసీ విద్యార్థులు చాందిని(979) మార్కులు, రుషిత(947) సాధించారు. అలాగే జూనియర్ ఇంటర్‌లో 166మందికి గాను 131 మంది ఉత్తీర్ణత సాధించగా బైపీసీ విద్యార్థి సుజాత(419), సీఈసీ విద్యార్థి షేక్ షబన(451) మార్కులుఇచ్చాయని చంద్రమ్మ తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిటాస్ అకాడమీ విజయ దుందుభి

తిరుపతి విద్య ఏప్రిల్ 12 ప్రభాత వార్త



ఇంటర్మీడియట్ ఫలితాల్లో మెరిటాస్ అకాడమీ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మ్రోగించారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు జూనియర్ ఎంపీసీలో కే వర్షిత 463,కే.లిఖిత 462, ఎస్ తమన్నా 461 కే సంజయ్ ప్రీతం 461 మార్కులు సాధించారు అదేవిధంగా 30 మంది విద్యార్థులు 450 మార్కులకు పైగా వచ్చాయని, 48 మంది విద్యార్థులకు 400 పైగా మార్కులు వచ్చాయని తెలిపారు. జూనియర్ బైపిసి లో డి శ్రీరామ్ 432 కె సంజన 430 మార్కులు సాధించారు. 15 మంది విద్యార్థులుకి 400 మార్కులు పైగా వచ్చాయని తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపక బృందానికి కళాశాల సెక్రటరీ డాక్టర్ కె శశికళ,కళాశాల వైస్ ప్రెసిడెంట్ చంద్రిక అభినందించారు.

## రాజు విద్యా సంస్థల విజయభేరి

తిరుపతి విద్య ఏప్రిల్ 12 ప్రభాత వార్త



ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో తిరు పతి రాజు విద్యా సంస్థల విద్యార్థులు విజయ భేరి మ్రోగించారు. ఈ విజయాలు సాధించడానికి కారకులైన అధ్యా పకులను అధ్యాపకేతర సిబ్బందిని, విద్యా ర్థులు తల్లితండ్రులను రాజు విద్యాసంస్థల యాజమాన్యం చైర్మన్ చమ్మర్తి జగన్ మోహన్ రాజు,ఏజీఎం వంశీకృష్ణ అభినందనలు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు సీనియర్ ఇంటర్లో డి యశ్వంత్ 985, ఎం యశ్వంత్ 983, ఎం పుణ్య కీర్తన 981,పి కావ్య శ్రీ 980 మార్కులు సాధించారు.ఇంకా 900 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 121 మంది ఉన్నారని తెలిపారు.జూనియర్ ఇంటర్లో వి జూహిత 465, ఆర్ కుసుమిత 465,ఆర్ ఉదిత్ గౌతమ్ 465,ఎం ఇషిత 464,ఎస్ ప్రియ వర్షిని 464,డి తనుజ 464 మార్కులు సాధించారు. ఇంకా 400 పైగా సాధించిన విద్యార్థులు 110 మంది ఉన్నారని తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎంజిఎం విద్యార్థుల ప్రతిభ

తొట్టంబేడు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త




ఇంటర్‌మీడియట్ పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఎంజిఎం జూనియర్ డైరెక్టర్ గుడ్లూరుమయూర్ అన్నారు. 2025 సంవత్సరం ఇంటర్ పబ్లిక్ ఫలితాల్లో శ్రీకాళహస్తి ఎంజిఎం జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు.ఈ కార్యక్రమంలో ఎంజిఎం కళాశాల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో అభినందన సభ ఏర్పాటు చేశారు. సీనియర్ ఇంటర్‌విభాగంలో 1000 మార్కులకు గాను ఎస్.సాయిపల్లవి 988, బైపిసి విభాగంలో బిందువైష్ణవి 979, సిఈసి విభాగంలో కె.లోహిత 958 మార్కులు సాధించారన్నారు. అలాగే జూనియర్‌ఇంటర్ విభాగంలో 440 మార్కులకు గాను కె.జ్యోతికుమార్ హాసిని ప్రియ 434, సిఈసి విభాగంలో 500 మార్కులకు గాను జి.కిషోర్ 490 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని మొత్తం ఎంజిఎం కళాశాల విద్యార్థుల్లో 95శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.ఎస్.రత్నం, అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో విక్రం విద్యార్థుల విజయకేతనం



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: ఇంటర్ పరీక్షా ఫలితాల్లో విక్రమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు కళాశాల విద్యాసంస్థల డైరెక్టర్ డా.జి.చంద్రశేఖర్, కరస్పాండెంట్ కె.ముని లక్ష్మిలు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి గ్రూపులో ఎం.పావని(988), వై.గుణవర్ధన్ (988) పి.రాఘవసాయి(983), బైపిసి విభాగంలో ఎ.భువన్‌వెంకట్(966), సిఈసిలో ఆర్.మోహిత్‌జైన్(945), ఎంఈసి గ్రూపులో ఎ.స్నేహజైన్(896), ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో వి.చందు(463). కె.తనుజశ్రీ(463), ఎంఈసిలో ఆర్‌దక్షి(490), సిఈసిలో ఎస్‌కె.హాలీమా(484) మార్కులు సాధించినట్లు తెలిపారు

# గూడూరు డివిజన్

## ఇంటర్ ఫలితాల్లో విక్రమ్ విద్యార్థుల ప్రతిభ



సూళ్లూరుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: పట్టణంలోని విక్రమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో కె.రామకృష్ణారెడ్డి 462 మార్కులతో మొదటి స్థానంలో నిలవగా, దీక్షిత 422 మార్కులు, ఎస్.సాయి, కె.పురుషోత్తం 451 మార్కులతో తర్వాత స్థానాల్లో నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో ఎం.మునికిరణ్ 980 మార్కులతో ప్రథమస్థానంలో నిలవగా, కె.మునిపూర్ణిమ 979 మార్కులతో ద్వితీయ స్థానం, వి.నందిని, జి.రోహిత్‌లు 970 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ఐ.రామ్‌చరణ్ 974, సుష్మస్వరాజ్ 955, నిష్మిత 951 మార్కులు సాధించారు. బైపిసి గ్రూపులో ఎం.ఆలినా 932, షేక్‌ఆలియా 903 మార్కులు సాధించారు. సిఇసి గ్రూపులో ఐ.మధుమిత 860 మార్కులు సాధించింది. శ్రీప్రతిభ, విక్రమ్ జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల కరస్పాండెంట్ జలదంకి విజయబాబురెడ్డి విద్యార్థులను అభినందించి వారికి క్యాష్ రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, లెక్చరర్లు శివ, మంజుభాషిణి, రత్నకుమార్, సుధాకర్, శ్రీనివాసులు, చెంగయ్య, రత్నం, షఫి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నూతన పరిశోధనల వైపు అడుగులు వేయండి: డైరెక్టర్




కోట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : యువ ఇంజినీర్లు దేశానికి ఉపయోగపడే నూతన పరిశోధనలు వైపు అడుగులు వేయాలని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం కోట మండలం విద్యానగర్ లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ఇసిఇ విభాగం ఆధ్వర్యంలో యాక్సిన్ 2కె సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి విజయకుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకొని నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ముందుకు పోవాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఉద్యోగాలు పొందాలంటే ఎక్స్‌ట్రా కరికులం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సదస్సులో పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, సర్క్యూట్ డి బగ్గింగ్, స్పాట్ ఈవెంట్స్ నిర్వహించారు. విజేతలకు విజయకుమార్‌రెడ్డి చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ హరనాథరెడ్డి, అసోసియేషన్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ నాగార్జునరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన విక్రమ్ కాలేజి విద్యార్థులు



నాయుడుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో నాయుడుపేట విక్రమ్ జూనియర్ కాలేజి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించి తమ సత్తాచాటారు. ఇంటర్ సెకండియర్ ఎంపిసిలో ఎం.హేమంత్‌కుమార్ 988 మార్కులు సాధించి నాయుడుపేటలో రికార్డు సృష్టించారు. అలాగే బైపిసిలో ఎం.దిలీఫ్‌రెడ్డి 967 మార్కులు సాదించగా సిఈసిలో ఎల్ సుష్మ 878 మార్కులతో టౌన్‌ఫస్ట్‌గా నిలిచారు.అదే విధంగా ఫస్ట్‌ఇయర్‌లో వి.సాయిశివప్రియ 460 మార్కులు కైవసం చేసుకొన్నారు. బైపిసిలో షేక్ సమీరా 419 మార్కులు సాదించగా సిఈసిలో షేక్ ఆలియా 428 మార్కులు సాదించారు.విక్రమ్ జూనియర్ కాలేజి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత మార్కులు సాధించి నాయుడుపేటలో రికార్డు సృష్టించినట్లు కరస్పాండెంట్ జలద ంకి విజయబాబురెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో కాలేజి డైరెక్టర్ కామిరెడ్డి సుబ్బారెడ్డి, ముత్యాల సంఘమిత్ర అధ్యాపకులు విద్యార్థులు ఉన్నారు.

## ఎస్‌బిఎన్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

వెంకటగిరి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: ఎస్‌బిఎన్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. సీనియర్ ఇంటర్లో జి.సంధ్య 986, కె.రీతి 985, కె.వాసంతి 982, బి.దివ్యశ్రీ 980, ఎస్.హేమాద్రి 970, ఎం.పూజిత 934 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్లో జింక రిషిత 465, కె.నాగసాయి ఉమేష్ 461, జి.గీతిక 461, బి.కార్తీక్ సెల్వి 426, ఏ.సాగరి 419, ఏ.ఈశ్వరమ్మ 432 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వడిమల శేఖర్ బాబు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించినఏపి మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థులు వెంకటగిరి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో 70 శాతం, ద్వితీయ సంవత్సరంలో 82 శాతం ఫలితాలను సాధించారని ప్రిన్సిపాల్ తులసి జ్యోతి తెలిపారు.మొదటి సంవత్సరం ఎంపిసిలో కె.మునికుమార్ 470 మార్కులకు 463 మార్కులు, సిఇసిలో వై.శిరీష 500 మార్కులకు 423 మార్కులు సాధించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో ఎస్. దవనిక 1000 మార్కులకు 969 మార్కులు, బైపేసీలో ఎస్. దామినీ పద్మావతి 961 మార్కులు సాధించారని ఆమె వివరించారు.

## కాళంగి నదిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం

సూళ్లూరుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : పట్టణంలోని హోలీక్రాస్ హైస్కూలు వెనుకవైపున ఉన్న కాళంగి నదిలో గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని శనివారం గుర్తించారు. మన్నారుపోలూరు విఆర్‌ఓ ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని గుర్తించారు. మృతురాలి వయస్సు 50 నుంచి 55 సంవత్సరాలు మధ్యలో ఉండవచ్చు. ఎర్రని చీర, పసుపు రంగు పావడా ధరించి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్ఐ బ్రహ్మనాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కిడ్నీ బాధితురాలికి రూ.73 వేలు ఆర్థిక సహాయం



కోట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామానికి చెందిన షేక్ ఆఫిన్ కిడ్నీల వ్యాధితో బాధపడుతూ తిరుపతి లోని స్విమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. చికిత్స కోసం అక్కడి వైద్యులు రూ.10 లక్షలు ఖర్చవుతుందని చెప్పడంతో ఆ పేద కుటుంబం ఏమి చేయలేక దిక్కుతోచని స్థితిలో ఉండిపోయింది. దాతలు స్పందించి ఆ బాధితురాలిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ మేరకు వైసిపీ తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గం యువనేత నేదురుమల్లి హరిశ్చంద్రారెడ్డి తన స్నేహితుల ద్వారా రూ.73 వేలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. ఆ స్నేహితులు న్యూజిలాండ్, యునైటెడ్ ఫ్రెండ్స్, ఆక్వాల్యాండ్, తెలుగు లీడర్స్, క్రైస్ట్ చర్చ్ ఫ్రెండ్స్ ద్వారా సహాయం చేయించామని హరిశ్చంద్రారెడ్డి తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఆ పేద కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

## అత్యధిక వేతనంతో ఎంపికైన విద్యార్థికి అభినందనలు



కోట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో మూడవ సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతున్న సిఎస్‌సి బ్రాంచ్‌కి చెందిన కె.ఇందుప్రియ వాల్‌మార్ట్ కంపెనీకి ప్రాంగణ ఎంపికల్లో ఎంపికైందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఆన్‌లైన్‌లో 40 మంది విద్యార్థులు హాజరు కాగా, 20 మంది ఎంపికయ్యారు. కోడింగ్ ఛాలెంజ్ నిర్వహించగా నలుగురు ఎంపికయ్యారు. మరో రెండు రౌండ్లలో వచ్చిన మార్కుల ఆధారంగా సిఎస్‌సి విద్యార్థి ఇందుప్రియ ఇంటర్‌షిప్‌కి నెలకు లక్ష రూపాయలు వేతనం, ఇంటర్ షిప్ తర్వాత సంవత్సరానికి 27 లక్షలు వేతనం పొందుతుందని డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ కిషందర్ పాల్గొన్నారు.

### ఉత్తమ ఫలితాలు సాధించిన...

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు



బాలాయపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : 2025 ఇంటర్ ఫలితాల్లో వెంగమాంబ పురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమఫలితాలు సాధించారు. సీనియర్ బైపీసీ ఎం.గాయత్రి 952/1000, సీనియర్ సిఇసి ఎం శోభారాణి 933/1000, జూనియర్ బైపీసీ వర్షిని 394/440, జూనియర్ సిఇసి శ్రావని 404/500 మార్కులు సాధించారు. అలాగే ఉత్తీర్ణత పొందిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కళాశాల అధ్యాపకులకు వెంగమాంబ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జేఎస్ రాంగోపాల్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## ఏపీఆర్జేసీలో 96 మంది విద్యార్థులు ఇంటర్లో ఉత్తీర్ణత



వెంకటగిరి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: పట్టణం లోనే ఏపీఆర్జేసీ కళాశాలలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరంలో 96 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సి పాల్ శారద బాయ్‌చౌదరి తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 99 మంది హాజరు కాగా 93 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 93 మంది హాజరు కాగా 91 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో సురేష్ 457 మార్కులు, బైపీసీలో దుర్గాప్రసాద్ 419 మార్కులు, ఎంఎస్ఎల్ మధు కిరణ్ 456 మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వెంకట కుమార్ 964 మార్కులు, బైపీసీలో దినేష్ కుమార్ 976 మార్కులు, ఎంఈఓ సప్తగిరి 935 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఏపీఆర్జేసీ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆమె వివరించారు.

## పౌష్టిక ఆహారం తీసుకోవాలి : సిడిపిఓ




వెంకటగిరి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : గర్భవతులు పౌష్టిక ఆహారం తీసుకుంటే తల్లి బిడ్డఆరోగ్యంగా ఉండాలని సిడిపిఓ షంషాద్ బేగం తెలిపారు. సోమ సానిగుంట పూజారి వీధిలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతు లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1000 రోజులు కార్యక్రమం గురించి ఆమె వివరించారు.గర్భవతి అయిన వెంటనే అంగన్వాడి కేంద్రాల్లో పేరు నమోదు చేసుకోవాలని చెప్పారు. నాలుగు నెలలు టిటి ఇంజక్షన్ వేసుకోవాలని, అంగన్వాడి కేంద్రంలో ఎస్ ఎన్ పి గర్బవతి తినాలి, కనీసం నాలుగు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. బిడ్డ పుట్టిన అరగంటలో మురళి పాలు ఇవ్వాలని, ఆరు నెలల పాటు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు.

## చారిటబుల్ ట్రస్ట్‌చే మరుగుదొడ్లు ప్రారంభం

చిల్లకూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: మండలంలోని కలవకొండ క్షేత్రంలో స్వయంభుగా వెలసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ప్రాంగణంలో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంతో సుమారు 7లక్షల రూపాయల వ్యయంతో భక్తుల సౌకర్యార్థం స్త్రీ,పురుషులకు ఆరు గదులతో మరుగుదొడ్లను నిర్మించారు. శనివారం వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆలయ ఈవో ముసునూరి రవికృష్ణ,వేద పండితులు స్వాగతం పలికి, స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో ఆలయ నిర్మాణ స్ఫూర్తి ప్రదాత యరటపల్లి జానకిరామిరెడ్డి, ట్రస్ట్ కార్యదర్శి రామయ్య నాయుడు, వెంకటేశ్వర్లునాయుడు, టిడిపి మండల కార్యదర్శి నెల్లటూరు చిరంజీవి, ఉడత శ్రీనివాసులు, బాబు, ప్రజేంద్రారెడ్డి, నెల్లూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని విజయవంతం చేద్దాం



వాకాడు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : ఈనెల 14వ తేదీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యా ఆరోగ్యశాఖ మాజీ కమిషనర్ రామకృష్ణారావు అన్నారు. శనివారం వాకాడు ఇరిగేషన్ అతిథిగృహంలో సమాజ చైతన్య సమితి ఆధ్వర్యంలో కోట వాకాడు చిట్టమూరు నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులు, ఉమ్మడి ఎన్జీవో వాకాడు తాలూకా అధ్యక్షుడు కృష్ణ, రంగనాథ్‌లు మాట్లాడుతూ సమాజ చైతన్య సమితి ఆధ్వర్యంలో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జై శ్రీ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగస్తులు కుంభాల కోటయ్య, నెల్లిపూడి బాలాజీ, సభ్యులు కేశవులు, డాక్టర్ శ్రీనివాసులు, ప్రతాప్ కుమార్, ప్రసన్నకుమార్, పాల్, గాయం ఏడుకొండలు, ప్రసాద్, పోలయ్య తదితరులు ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీవేమ ప్రభంజనం



నాయుడుపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీవేమ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ఇంటర్ ఫస్ట్‌ఇయర్ ఎంపిసిలో వి.శ్రీహాసిని, వి.నేహశ్రీ 465 మార్కులతో నాయుడుపేటలో టౌన్‌పస్ట్‌గా నిలిచారు. బైపిసిలో షేక్ అజ్రాఅంజుం 419 మార్కులు సాదించగా ఎమ్‌ఈసిలో టి.ఐశ్వర్య 458 మార్కులు కైవసం చేసుకొన్నారు.అదే విధంగా సెకండ్ ఇయర్ ఎంపిసిలో ఎమ్ జశ్వంత్,కె శ్రావణ్‌కుమార్‌రెడ్డి 982 మార్కులు సాదించి ప్రదమస్థానంలో నిలిచారు.బైపిసిలో కె.నందితచౌదరి 961మార్కులు సాదించగా సిఈసిలో జి అరుణ 765మార్కులు సాదించినట్లు శ్రీవేమ ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు. నాయుడుపేటలో శ్రీవేమ జూనియర్ కాలేజి వందశాతం ఉత్తీర్ణత సాదించి ప్రభంజనం సృష్టించిందని ఆయన తెలిపారు.

## సాయి విద్యానికేతన్ జూనియర్ కాలేజీ ప్రభంజనం




చిల్లకూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: ఈ నెల 12వ తేదిన వెలువడిన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాలలో చిల్లకూరు మండల కేంద్రంలో ఏర్పాటై ఉన్న సాయి విద్యానికేతన్ జూనియర్ కాలేజీలో విద్యార్థిని గాయత్రి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో 465/470 మార్కులు సాధించి, గూడూరు డివిజన్‌లో ప్రథమ స్థానాన్ని సిహెచ్‌మోనిష 464/470 ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా 12 మంది విద్యార్థులు 450 పైగా మార్కులు సాధించడం జరిగింది. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థుల ను అధ్యాపకులను సాయి విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ బి.వెంకటేశ్వర్లు మేనేజింగ్ డైరెక్టర్ టి.నరేంద్రరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డి.బాబురెడ్డి, ప్రిన్సిపల్ ఏ.మునిశేఖర్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో విశ్వసాయి విజయం



తిరుపతి విద్య,ఏప్రిల్ 12 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రథమ, ద్వితీయ ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధింపచేసి విశ్వ సాయి మరోసారి ప్రతిభ చాటింది.ఉత్తమ మార్కులు సాధించి విజేతలుగా నిలచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు అభినందిస్తూ సీనియర్ అధ్యాపక బృందం కలిగి ప్రణాళికాయుత విధానాలు అనుసరిం చబట్టే విశ్వసాయి కళాశాల మంచి ఫలితాలు సాధిస్తోందని అన్నారు. సీనియర్ ఇంటర్‌లో బై.పి.సి.విభాగంలో 1000 మార్కులకు గాను యం. మహమ్మద్ ఉమామమా 974 మార్కులు,డి. సంజన 968, యన్. చేతన 967, యం.శ్రీ లక్ష్మీ 962, 900 మార్కులు పైన 18 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.యం.పి.సి. విభాగంలో 1000 మార్కులకు గాను యం. గ్రీష్మరెడ్డి 988, యన్. హర్షవర్ధన్ 984, వి. నవీనా 981, పి. బేబి షాలిని 979, ఏ గోవర్ధన్ రెడ్డి 975, కె. ఫసీయుద్దీన్ 975, 950 మార్కులు పైన 42 మంది, 900 మార్కుల పైన 91 మంది. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. జూనియర్ ఇంటర్ లో యం.పి.సి. విభాగంలో 470 మార్కులకు గాను టి. లిఖిత 465, జె. హర్షసాయి 465, పి. జీవిత 462, ఎ.గోపికృష్ణ 461, యస్.కె. షాహీర్ 461, పి.వి. చందన 461, జి. పార్ధసారధి 460, యస్. సుమయ్య 460, 450 మార్కులు పైగా 22 మంది, 400 మార్కుల పైన 113 మంది అత్యుత్తమ ఫలితాలు సాధించారు.బై.పి.సి. విభాగంలో 440 మార్కులకు యు.ప్రణతి 434, టి.ఊహ 432, యు.జోత్స్న 423,పి.మేధశ్రీ 421 మార్కులు 400పైగా 8 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు,టీచింగ్ స్టాఫ్ అభినందిస్తూ ఇకముందు పై చదువులలోను ఇదే స్ఫూర్తితో విజయాలు సాధించాలని శుభాభినందనలు తెలియజేశారు.

## అన్న ప్రసాదం తనిఖీచేసిన ఇఓ



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 12 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరిగింది. వరుస సెలవుతో శివయ్య సన్నిధి శనివారం నుంచి కిట కిట లాడుతుంది. ఉదయం నుంచి ఆలయంలో భక్తుల తాకిడిని గుర్తించిన కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి ఆలయంలో తిష్టవేసారు. ఓ వైపు దళారులపై నిఘా పెట్టి, అడ్డదారి దర్శనాలపై దృష్టి సారించారు. క్యూలైన్లలో భక్తులను క్రమబద్ధీ కరిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న సేవల్లో అతి ముఖ్యమైనది అన్న ప్రసాదం. రోజుకు పదివేల మందికి ఇక్కడ ఉచిత భోజనాలు అన్న ప్రసాదంగా అందిస్తున్నారు. ఈ నేపధ్యంలో శనివారం ఉదయం నుంచి భక్తుల తాకిడి అధికంగా ఉండటంతోఇఓ బాపిరెడ్డి అన్న ప్రసాదంలో ఆకస్మిక తనిఖీలు చేసారు. భక్తులకు వడ్డించే ముందు ఆయనే సాంబార్,సరం, పచ్చడిలు రుచి చూసారు.అలాగే అన్నం బాగా ఉడికిందా? లేదా? పరిశీలించారు. భక్తులు భోజనం చేసే సమయ ంలో ఆయన దగ్గరుండి పలువురు భక్తులను రుచిని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా లోపాలున్నాయా? అని ప్రశ్నించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్నప్రసాదం పర్యవేక్షకులు విజయసారధికి పలు సూచనలు చేసారు.

## పౌర్ణమి గ్రామోత్సవం



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 12 ప్రభాతవార్త : పౌర్ణమి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. కాగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో సామాజిక కార్యక్రమాల్లో భాగంగా అన్నదానాలు జరిపారు. రాత్రి స్వామి అమ్మవార్లను పౌర్ణమి సందర్భంగా గ్రామోత్స వం నిర్వహించారు.శనివారం పౌర్ణమి కావటంతో స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో అలంకార గురుకుల్స్ రాజేష్, సురేష్‌లు చక్కగా అలంకరించారు. వాహనాల మండపం వద్ద స్వామి అమ్మవార్లను ప్రతిష్టించి గ్రామోత్సవం జరిపారు. ఉత్సవంను టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం సారధ్యంలో సాగింది. తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధి, బజారు వీధుల మీదుగా గ్రామోత్సవం సాగింది. నాలుగుమాడావీధుల్లో ఇంటి వద్ద స్వామి అమ్మవార్ల కు హారతులిచ్చారు.

## మంచి కార్యక్రమాలతో...ఓర్వలేకనే భూమన విమర్శలు

### -గోవులు చనిపోయాంటూ ఆయన ఆరోపణలు -టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు



తిరుమల,ఏప్రిల్ 12ప్రభాతవార్తప్రతినిధి:టిటిడి ఆధ్వర్యంలో హిందూ సనాతన ధర్మాన్ని మరింతగా కాపాడటానికి, విస్తృతపరచడానికి అనేక మంచి కార్యక్రమాలు చేపడుతున్నామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. గోమాతకు హిందూ ధర్మంలో ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతాకాదని, వేదకాలం నుండే గోమాతను దేవతలతో సమానంగా పూజిస్తూ వస్తున్నామని ఆయన తెలిపారు. ఎస్వీ గోశాలలో గోవులు చనిపోయాని వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు, అసత్యాలు పలకడం మానుకోవాలన్నారు. ఒక్క గోవు చనిపోయినా దాన్ని సాధారణ ఘటనగా భావించలేమని, ప్రజలను మోసగిం చేందుకు ఇలాంటి కుట్రలు,బురదజల్లడం బాధాకరమన్నారు. భక్తులందరూ ఈ దుష్ప్రచారాన్ని నమ్మవద్దని నాయుడు విజ్ఞప్తి చేశారు. భూమన చెబుతున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. కల్పిత ఆరోపణలు చేయడం అత్యంత విషాదకరమన్నారు.

## వెంకయ్యకు ఆత్మీయపలకరింపు



తిరుపతి(రవాణ),ఏప్రిల్ 12ప్రభాతవార్త: మాజీ ఉపరాష్ట్రపతి ఎం,వెంకయ్యానాయుడు శనివారం తిరుపతికి విచ్చేయడంతో బిజెపి నాయకులు ఆత్మీయ పలకరింపుతో స్వాగతం పలికారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథరెడ్డి, అశోక్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. దుశ్శాలువతో సన్మానించారు. ఆప్యాయంగా వెంకయ్యనాయుడు అభిమానులను పలకరించారు.

## సనాతన ధర్మ ఆధ్యాత్మిక ర్యాలీ



తిరుపతి(రవాణ),ఏప్రిల్ 12ప్రభాతవార్త: తిరుపతిలో శనివారం సాయంత్రం సనాతన ధర్మ ఆధ్యాత్మిక ర్యాలీ నిర్వహి ంచారు. హిందూ మతాన్ని కాపాడుకోవాలని, దేవాలయాలను పరిరక్షించుకోవాలని కోరారు.

### కన్నుల పండువగా...

## శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం

### వైభవంగా కోదండరాముల వారి గరుడ వాహన సేవ



చంద్రగిరి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త: శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. టిటిడి అనుబంధ శ్రీకోదండరామస్వామి వారి ఆలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, నిత్యకైంకర్యాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. 7 గంటల నుండి 9 గంటల వరకు యాగశాల వద్ద వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి పుణ్యాహవచనం, సద్యో అంకురార్పణ, రక్షాబంధనం, విశేషారాధన గావించారు. రక్షాబంధనం, అగ్నిప్రతిష్ట, మధుపర్కం, కన్యాదానం, మహాసంకల్పం, శ్రీసీతారాముల వారికి ప్రవరలు, మాంగళ్యపూజ నిర్వహించారు. అనంతరం మాంగళ్యధారణ, ఉక్తహోమాలు, పూర్ణాహుతి, నివేదన, అక్షతారోహణం, ముత్యాల తలంబ్రాల సమర్పణ, విశేష నివేదన, మాలమార్పిడి, అక్షతారోహణ, వేదపం హారతి, చతుర్వేద పారాయణం, యజమానికి వేద ఆశీర్వాదం, హారతి సమర్పించారు. 10 గంటల నుండి 11.30 గంటల వరకు శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి 7.30 గంటల వరకు శ్రీరామచంద్రుడు తన శ్రీమహావిష్ణువు అలంకరణలో పౌర్ణమినాడు గరుడ వాహనంపై అధిరోహించి గ్రామవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ దేవేంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ మునిహరిబాబు, సీనియర్ అసిస్టెంట్ మహేష్, ఆలయ అర్చకులు శ్రీనివాస భట్టార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో అశ్వమేధ ప్రతిభ




తిరుపతి, విద్య ఏప్రిల్ 12 ప్రభాత వార్త: స్థానిక యంఆర్‌పల్లి సర్కిల్ నందు గల అశ్వమేధ జూనియర్ కళా శాల విద్యార్థిని, విద్యారులు ఇంటర్ ఫలితాల్లో అద్భుతంగా రాణిస్తున్నట్లు డైరెక్టర్లు అబ్దుల్ ఇస్రత్,టీఎం గోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రథమ సంవత్సరం బైపిసి నందు టి సి.దీపిక 434. వర్ష,ఎస్.భార్గవి 433,ఈ. భవ్యశ్రీ, డిల్లి రాణి 432,ధాన్యశ్రీ 431 వైష్ణవి, జే.లిఖిత,హెచ్.పూజిత 430 మార్కులు సాధించారు.వీరితో పాటు 52 మంది విద్యార్థులకు 400 మార్కుల పైన సాంధించారు.ప్రథమ సంవత్సరం ఎంపీసీలో నందు ఎం గ్రీష్మ 464,టి గ్రేష్మ 463,ఎ.ఉషశ్రీ 463,బి హాసిని 463,కె భాను ప్రకాష్ 462,నాగకౌషిక 460 వీరితో పాటు 98 మంది విద్యార్థులు 400 కు పైగ మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ నందు డి.వినిత 986,ఏ జీవి వైష్ణవి 983,బి.డోన 981, ఏ.సారిక 980 మార్కులతో పాటు 52మంది 900మార్కులకు పైన సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వి మోక్షిత 988, డి.శ్రీ వైష్ణవి 986 పి నిఖిల్ 985 వై మోహిత్ రెడ్డి 984 జి వెంకట్‌రెడ్డి 984 వి నిషితరెడ్డి 983 కే యువశ్రీ 980 వీరితో పాటు 62 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించారు అని తెలిపారు.ఈ సంధ్బంగా విదార్థులను డైరెక్టర్స్ తో పాటు ప్రిన్సిపాల్స్ సుమతి, రామయ్య,అధ్యాపకులు అభినంధించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎమరాల్డ్స్ విజయకేతనం



తిరుపతి విద్య,ఏప్రిల్ 12 ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ బోర్డువారు విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో తిరుపతి లోని ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత విజయం సాధించి తమ ఆదిపత్యాన్ని నిరూపించుకున్నట్లు కళాశాల సంచాలకులు గిరిధర్ విశ్వనాథ్ లు తెలిపారు.ఈ పలితాల్లో ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఎం.ఇ.సి నందు వి.మురళి ధరన్ 973, బి. నిరంజన్ రెడ్డి 972, ఎమ్. బాలాజి 972, బి. వాసు 971, సి.ఇ.సి నందు కె. సంజయ్ ఆచారి 949, ఆర్. గణేష్ 948, పి. పూర్నేష్ 942, ఎం.పి.సి నందు కె. కిరణ్ కుమార్ 971, టి. త్రిశాంత్ 968, డి. పూర్నేష్ 962, ప్రథమ సంవత్సరం ఎం.ఇ.సి నందు ఎమ్. పూజిత 489, దేవేష్ రాయల్ 486, పి. కావ్య 485, సి.ఇ.సి నందు పి. తస్లీమ్ 476, పి. తనుశ్రీ 475, సి.హెచ్. సుదేవి 472, ఎం.పి.సి. నందు టి.ఎమ్. మోహ్మద్ 448, ఎమ్. పవన్ సాయి 424 మార్కులతో టాపర్లుగా నిలిచినట్లు వాళ్ళు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంతటి ఘనవిజయానికి కారకులైన ఉపాధ్యాయులను అభినందించారు.